## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం.. మా జన సముద్రం.. ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం.. అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:285 | శనివారం మే 17 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## విజయవాడలో తిరంగా ర్యాలీ.. హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

విజయవాడ నగరంలో వేలాది మందితో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు.

మిగతాది 2లో





2లో

## వైభవంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే కుమార్తె వివాహం.. హాజరైన మంత్రి లోకేశ్, రామ్మోహన్ నాయుడు

## నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసు.. వల్లభనేని వంశీకి 14 రోజులు రిమాండ్



2లో

# రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే: సీఎం చంద్రబాబు

### రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుఅధికారులకు దిశానిర్దేశం చేశారు.

అమరావతి: రికార్డు సృష్టించేలా విశాఖలో అంతర్జాతీయ యోగా డే నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మంత్ పాటించాలన్నారు. జూన్ 21న విశాఖలో ప్రధాని మోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమం నిర్వహణపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నెల రోజుల పాటు యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. విశాఖలో లక్షల మందితో కలిసి ప్రధాని మోదీ యోగాసనాలు వేస్తారని, ఆర్కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహించనున్నట్టు వెల్లడించారు. యోగా డే అనంతరం కూడా రాష్ట్రంలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సీఎం అన్నారు.



## అంతర్జాతీయ సమాజం దృష్టికి పాక్ ఉగ్ర కుట్రలు తీసుకెళ్లే యోచనలో భారత్!



ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని ప్రపంచ దేశాలకు వివరించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

మిగతాది 2లో



2లో

## చంద్రబాబు బ్రాండ్‌తోనే ఏపీలో పెట్టుబడులు: మంత్రి నారా లోకేశ్

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

## భారత్ సమీపంలో చైనా గూఢచారి నౌక.. పాక్‌కు సాయం చేసేందుకేనా?




మిగతాది 2లో

# మునుపెన్నడూ ఇలా లేదు..



## సిద్ధంగా ఉండండి..

విద్యుత్ శాఖ అధికారులకు CM రేవంత్ కీలక ఆదేశం





- రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగింది.
- భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్ సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
- రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, రాబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు.

హైదరాబాద్: గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. 2లో

# సంపాదకీయం

## ముగిసిన యుద్ధం, మిగిలిన ప్రశ్నలు

'మన తోబుట్టువుల, కుమార్తెల సిందూరాన్ని తుడిచివేసిన పర్యవసానమేమిటో నేడు ప్రతి ఉగ్రవాదికి, ప్రతి ఉగ్రవాద సంస్థకు తెలిసివచ్చింది. ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక పేరు కాదు, కోట్లాది భారతీయుల మనోభావాలకు ప్రతిబింబం'... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం రాత్రి జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలోని మాటలవి. భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఆపరేషన్ సిందూర్‌లో ఒక విరామం మాత్రమేనని దేశ ప్రజలు విశ్వసించేలా చేసేందుకు ఆయన ప్రయత్నించారు. మోదీ స్వాభావిక వాక్చాతుర్యం, శ్రోతలను సమ్మోగ్ధం చేసే మాటకారితనం ఆ ప్రసంగంలో బాగా కనిపించాయి. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న పాకిస్థాన్‌కు భారీ నష్టాన్ని కలిగించడంలో ఆపరేషన్ సిందూర్ సఫలమయిందని మోదీ అన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ ప్రాతిపదికన కొత్త లక్ష్మణ రేఖలు నిర్దేశిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వంతో చర్చలు ఉగ్రవాదం, ఆక్రమిత కశ్మీర్‌పైన మాత్రమే జరుగుతాయని ప్రధానమంత్రి ప్రకటించారు. ఇస్లామాబాద్ పాలకులు అణ్వస్త్రాల బూచిని చూపుతూ పాల్పడుతున్న బ్లాక్ మెయిల్‌కు భారత్ బెదరదు, జడవదు అని, మళ్లీ రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తే కఠినంగా ప్రతిస్పందించేందుకు భారత సైన్యం సదా యుద్ధ సన్నద్ధమై ఉందని నరేంద్రమోదీ హెచ్చరించారు. ఒకపక్క, ఇక్కడ, ఇలా, భారత రాజకీయాల శక్తిమంతుడు తాను పాకిస్థాన్‌ను కాళ్ళబేరానికి రప్పించాకనే కాల్పుల విరమణ జరిగిందంటూ టీవీలో ప్రసంగిస్తుండగానే అక్కడ వేలమైళ్ళ దూరంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ కథనానికి వరుస తూట్లుపొడిచాడు. తాను, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో తీవ్ర ప్రయత్నాలు చేసి దక్షిణ ఆసియాలోని రెండు అణ్వస్త్ర రాజ్యాలను కాల్పుల విరమణకు ఒప్పించామని ట్రంప్ పేర్కొన్నారు.

ప్రపంచ మీడియా పతాక శీర్షికల్లో ఉండేందుకు మోదీ కంటే ఎక్కువగా ట్రంప్ ఆరాటపడడం గత కొద్ది రోజుల్లో ఇది మూడోసారి. కాల్పుల విరమణకు అంగీకరించినట్టు భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాలు ప్రకటించకముందే ట్రంప్ ఆ విషయాన్ని తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో వెల్లడించారు. మరి కొద్ది గంటల్లోనే, భారత్, పాకిస్థాన్‌లకు నచ్చచెప్పేందుకు అమెరికా ప్రభుత్వం రాత్రికి రాత్రి చేసిన ప్రయత్నాల గురించి సవివరంగా ట్వీట్ చేశారు. కశ్మీర్ వివాదాన్ని పరిష్కరించేందుకు తాను మధ్యవర్తిత్వం నెరపుతానని కూడా ఆయన ప్రతిపాదించారు. మే 12న వైట్ హౌజ్‌లో మీడియా రోజువారీ గోష్ఠిలో ట్రంప్ ఆశువుగా చేసిన వ్యాఖ్యలు ఇంటా బయటా అసాధారణ వ్యక్తిలా వ్యవహరించే ప్రధాని మోదీని చిన్నబుచ్చేవిగా ఉన్నాయి. భారత్, పాకిస్థాన్‌లతో వాణిజ్య సంబంధాలను పూర్తిగా నిలిపివేస్తామని ఉభయ దేశాల ప్రధానమంత్రులకు గద్దించి చెప్పడం ద్వారా ఈ ఘర్షణ నుంచి విరమించుకునేలా చేశామని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇలా ట్రంప్ తనను వెంటాడడం కొనసాగుతుండడంతో సర్వత్రా తనకు ప్రచారాన్ని, ప్రాధాన్యాన్ని పొందడంలో అనితరసాధ్యుడైన మోదీ, ఇప్పుడు ఆ విషయంలో ఇబ్బందుల్లో పడ్డారు! భారత్ పాకిస్థాన్‌ల మధ్య సైనిక ఘర్షణలు తమ ప్రయత్నాల వల్లనే నిలిచిపోయానని అమెరికా ఘనంగా చెప్పుకున్న అంశాన్ని, కశ్మీర్ వివాదాన్ని పరిష్కరించేందుకు తాను మధ్యవర్తిత్వం నెరపుతానన్న ట్రంప్ ప్రతిపాదనను ప్రధాని మోదీ తన ప్రసంగంలో మాట మాత్రంగానైనా స్పృశించకుండా యథావిథిగా తన ఉద్వేగపూరితమైన ప్రసంగంలో ప్రజలను ముంచెత్తారు. పాకిస్థాన్ నాయకులు తమ ప్రసంగాల్లో అమెరికా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలుపగా, అమెరికా ఉనికిని భారత్ కనీసమాత్రంగానైనా అంగీకరించలేదు. భారతీయ ఆడపడుచుల నుదుటి 'సిందూరం'ను ఉగ్రవాదులు తుడిచేశారని మోదీ తన ప్రసంగంలో పదే పదే

## భారత్ సమీపంలో చైనా గూఢచారి నౌక.. పాక్‌కు సాయం చేసేందుకేనా?

మొదటిపేజీ తరువాయి
ఆపరేషన్ సిందూర్ తర్వాత హిందూ మహా సముద్రంలో చైనా గూఢచారి నౌక డ యాంగ్ యి హావో కదలికలు కనిపించాయి.

ఇంటర్నెట్‌డెస్క్: పాకిస్థాన్ సహా, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసేందుకు మన బలగాలు ఆపరేషన్ సిందూర్ ను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ జరిగిన వెంటనే భారత జలాల్లో చైనాకు చెందిన గూఢచారి నౌక 'Da Yang Yi Hao కదలికలు కనిపించడం చర్చనీయాంశమైంది. ఇది పాక్-చైనా బంధాన్ని తెలిపేలా ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు జాతీయ మీడియా కథనం రాసుకొచ్చింది .

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో చైనా నౌక భారత జలాలకు సమీపంలో సంచరించడం పలు అనుమానాలకు తావిచ్చింది. మన సముద్ర జలాల్లోని భారత నౌకల కదలికలు, నిఘా, ప్రతిస్పందన సామర్థ్యాన్ని, జలాంతర్గాముల కదలికలను హైడ్రోగ్రాఫిక్ పరికరాల సాయంతో చైనా పసిగట్టే అవకాశం ఉందని ఆ వర్గాలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలో ఉత్తరం వైపు మన నౌకాదళం అత్యంత అప్రమత్తమైన సంగతి తెలిసిందే. ఐఎన్ఎస్ విక్రాంత్ , బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది.

ఆ గూఢచారి నౌకకు ఉన్న అధునాతన సెన్సర్లతో ఐఎన్ఎస్ విక్రాంత్ సహా భారత యుద్ధ నౌకల కదలికలను పసిగట్టేందుకు వీలుంది.

పాక్‌కు తమ మద్దతు ఉందని సంకేతాలు పంపేందుకు, నిఘా సమాచారాన్ని సేకరించేందుకు ఈ మోహరింపు ఉపయోగించుకొని ఉండొచ్చని అనుమానాలు. ఒకవేళ పాకిస్థాన్‌లోని కరాచీపై భారత్ దాడి చేసేందుకు సన్నాహాలు చేస్తే, వాటిని ముందుగానే పసిగట్టి, సదరు సమాచారాన్ని పాకిస్థాన్‌కు తెలియజేసేలా ఈ మోహరింపు ఉండి ఉండొచ్చు.

చైనా ప్రతిష్ఠాత్మక బెల్ట్ అండ్ రోడ్ ఇన్షియేటివ్ (బీఆర్ఐ) కింద చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ నిర్మాణం జరుగుతోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా సీపెక్ ప్రాజెక్టు చేపట్టడంపై భారత్ మొదట్నుంచీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేస్తోంది. ఈ ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే పాక్‌లో రాజకీయంగా, ఆర్థికంగా స్థిరమైన పరిస్థితులు ఉండటం డ్రాగన్‌కు అత్యంత కీలకం. అది కూడా నిఘా వెనక కారణం కావొచ్చు.

ఈ నౌక భారత నౌకాదళ విభాగాల మధ్య కమ్యూనికేషన్‌ను అడ్డంకులు సృష్టించగలదు. యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్‌లో కీలకమైన జలాంతర్గాముల రాకపోకలను ఇది మ్యాప్ చేయగలదు. అలాగే ఇక్కడ సేకరించిన సమాచారాన్ని పాక్‌లో నిర్మించాలనుకుంటున్న మిలిటరీ లాజిస్టిక్స్ బేస్ కోసం ఉపయోగించుకోవచ్చు.

హిందూ మహాసముద్రంలో ఇలా చైనా నౌకల కదలికలు ఉండటం ఇదే తొలిసారి కాదు. 2024లో యువాన్ వాంగ్-6 వంటి నౌకలను మోహరించింది. ఈ ప్రాంతంతో భారత ఆధిపత్యాన్ని సవాలు చేసే లక్ష్యంగానే ఈ చర్యలు ఉన్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## వైభవంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే కుమార్తె వివాహం.. హాజరైన మంత్రి లోకేశ్, రామ్మోహన్ నాయుడు

మొదటిపేజీ తరువాయి
అనంతపురం: కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహ వేడుక అనంతపురంలో ఘనంగా జరిగింది. ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హాజరై వధువు చరిత, వరుడు రాహుల్ ఆదిత్యను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రముఖులకు స్వాగతం పలికారు. అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీ సమీపంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయం వద్ద దాదాపు 30 ఎకరాల విస్తీర్ణంలో పెళ్లి ఏర్పాట్లు చేశారు. అనంతపురం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

## రక్షణ బలగాలకు ఆత్మస్థైర్యం

### ఆలయాల్లో పూజలు..సర్వమత ప్రార్థనలు
### జనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ట షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు.

## కాకాణికి సుప్రీంలో ముందస్తు బెయిల్ నిరాకరణ



**క్వార్ట్జ్ అక్రమాల కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది.**

దిల్లీ: ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం తదితరాలపై పొదలకూరు పోలీసుస్టేషన్‌లో ఆయనపై ఫిబ్రవరిలో కేసు నమోదైంది.

## తిరుమల శ్రీవారికి రూ.3.63 కోట్ల విలువైన ఆభరణాలు



తిరుమల: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భారీ బంగారు కానుక అందజేశారు. కోల్‌కతాకు చెందిన సంజీవ్ గోయెంకా రూ. 3.63 కోట్ల విలువైన 5.267 కేజీల బంగారం, వజ్రాలు, విలువైన రత్నాలతో పొదిగిన కఠి, వరద హస్తాలను చేయించి స్వామివారికి సమర్పించారు. ఈ మేరకు తిరుమలలోని రంగనాయకుల మండపంలో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరికి ఆభరణాలను అందించారు.

# మునుపెన్నడూ ఇలా లేదు...

మొదటిపేజీ తరువాయి
భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు.

గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగింది. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ అత్యధికంగా 17,162 మెగావాట్లకు చేరుకుంది. ఈ డిమాండ్ 2025-26 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్లకు పెరుగుతుందని, ఆ మేరకు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.

ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్‌పైన దృష్టి సారించాలని సీఎం చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలి. విద్యుత్ ఉత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్టుల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్, కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని చెప్పారు.

జీసీసీ హబ్?గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని, హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలి. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలి.

ఫ్యూచర్ సిటీలో టవర్లు, పోల్స్, లైన్స్ ఏవీ బహిరంగంగా కనిపించకుండా పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా సెక్రెటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్క్ వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలని చెప్పారు. 160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునే ప్రణాళిక ఉండాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని పుట్‌పాత్‌లు, నాలాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

## విజయవాడలో తిరంగా ర్యాలీ.. హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

మొదటిపేజీ తరువాయి
విజయవాడ: నగరంలో వేలాది మందితో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యే, భాజపా, తెదేపా, జనసేన నాయకులు, నగరవాసులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రత చాటేలా విద్యార్థులు గీతాలాపన చేశారు.

## రక్షణ బలగాలకు ఆత్మస్థైర్యం

మొదటిపేజీ తరువాయి
ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## చంద్రబాబు బ్రాండ్‌తోనే ఏపీలో పెట్టుబడులు: మంత్రి నారా లోకేశ్

మొదటిపేజీ తరువాయి
గుత్తి: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. వివిధ సంస్థలు పెట్టుబడి పెట్టేందుకు సీఎం చంద్రబాబు బ్రాండే కారణమని చెప్పారు. అనంతపురం జిల్లా గుత్తి మండల బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్‌కు మంత్రి లోకేశ్ భూమిపూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ. 22వేల కోట్లతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. భూమిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడారు.

రాయలసీమలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటుతో 10వేల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటామని లోకేశ్ చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మన నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా.. దేశ అవసరాలకు కూడా ఉపయోగపడనుందని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులతో విద్యుత్ ఛార్జీలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని ఈ సందర్భంగా లోకేశ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం రోడ్లపై గుంతలనూ

## అంతర్జాతీయ సమాజం దృష్టికి పాక్ ఉగ్ర కుట్రలు తీసుకెళ్లే యోచనలో భారత్!

మొదటిపేజీ తరువాయి
ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై భారత్ ఇప్పటికే దౌత్య చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత దాయాది పై ద్వైపాక్షికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే కేంద్రం పలు దేశాల రాయబారులు, విదేశాంగ మంత్రులకు ప్రత్యేక బ్రీఫింగ్ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉగ్రవాదంపై పాకిస్థాన్ పోషిస్తున్న పాత్రపై న్యూఢిల్లీ వైఖరిని అంతర్జాతీయ సమాజానికి స్పష్టం చేయడానికి విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. అందుకోసం వివిధ రాజకీయ పార్టీలతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రతి ప్రతినిధి బృందంలో 5-6 మంది ఎంపీలు, ఒక విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారి, ప్రభుత్వ ప్రతినిధి ఉంటారు. మొత్తం ఎనిమిది గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈ బృందాలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ నేతృత్వం వహించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. వీరు మే 22న భారతదేశం నుంచి వివిధ దేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు వివరించనున్నట్లు సమాచారం. వారు ముఖ్యంగా ఐదు అంశాలకు ప్రపంచ దేశాలకు వివరిస్తారు.

### ఆపరేషన్ సిందూర్.. రక్షణ బడ్జెట్ రూ.50వేల కోట్ల పెంపు..!

1. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు
2. పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరణ
3. భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత
4. ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం
5. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నోఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును వివరించడం

ఈ విషయం గురించి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరుపుతోందని.. త్వరలో ఈ బృందాలను ఏర్పాటుచేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దు ఉగ్రవాదం అంశంపై దేశ ఐక్యతను ప్రదర్శించడానికి చేసే ఒక సమష్టి ప్రయత్నంగా దీనిని అభివర్ణించాయి. ఈ బృందాలు విదేశీ ప్రభుత్వాలు, రక్షణ అధికారులు, మీడియా సంస్థలతో చర్చలు జరపనున్నట్లు తెలిపారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు.. అటల్ బిహారీ వాజ్‌పేయీని ఎన్‌హెచ్‌ఆర్‌సీకి కి పంపడం వంటి విషయాలను ఆదర్శంగా తీసుకొని ఈ చర్యలకు సమాయత్తమవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

నాడు వాజ్‌పేయిని ఐరాసకు పంపిన పీవీ..

1994లో భారత్- పాకిస్థాన్ తీవ్ర ఉద్రిక్తతలను ఎదుర్కొన్న సమయంలో జమ్మూకశ్మీర్‌లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి ఇస్లామాబాద్.. యూఎన్ మానవ

జనసముద్రం



# దీన స్థితిలో నిరుపేద కుటుంబం..!

- అండగా నిలిచిన శ్రీ సీతారామ సేవా సమితి సంస్థ, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ
- 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ
- 2,500 ఆర్థిక సహాయం అందజేత

**జనసముద్రం న్యూస్ : మే 16 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

గోదావరిఖని మార్కండేయ కాలనికీ చెందిన దుర్గం రాముకు భార్య రేణుక, బీటెక్ చదివే కూతురు ఆశ్రీత, టెన్త్ చదివిన కొడుకు వంశీకృష్ణ ఉన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ పూర్తిచేసిన రాముకు రెండేళ్ల క్రితం పక్షవాతం తో పాటు కిడ్నీ సంబంధిత సమస్యలు రావడంతో మంచానికి పరిమితమయ్యాడు. దీంతో కుటుంబం నడవడం కష్టం కావడంతో రాము భార్య ప్రైవేట్ ఆస్పత్రిలో స్వీపర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. తల్లికి తోడుగా ఉండేందుకు బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న కూతురు ఆశ్రీత, ఉదయం



సాయంత్రం రోడ్లపై రాగి జావా విక్రయిస్తోంది. అలాగే టెన్త్ పూర్తి చేసిన కొడుకు వంశీకృష్ణ కూడా ఉదయం న్యూస్ పేపర్ వేస్తూ తల్లికి తోడుగా ఉంటున్నాడు. ఒకవైపు రాముకు ప్రతినెల వైద్యం అందించడానికి డబ్బులు సమకూర్చడానికి ఇబ్బంది పడుతూనే, ఇంకో దిక్కు కూతురు, కొడుకు చదువులకు డబ్బులు లేక ఆ తల్లి తల్లడిల్లుతోంది. విషయం తెలిసిన ఎన్టిపిసి లోని శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు స్పందించారు. శుక్రవారం ఈ నిరుపేద కుటుంబాన్ని శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు నేరుగా కలుసుకొని కుటుంబానికి ధైర్యం చెప్పారు. 50 కిలోల బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులతో పాటు రూ.2,500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాన్నీ ఆదుకునేందుకు మానవతా హృదయాలు ముందుకు రావాలని కోరారు. పిల్లల చదువు బాధ్యతలు స్వీకరించడంతోపాటు కుటుంబం పోషణకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడానికి పలువురు స్పందించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా పాప సెమిస్టర్ల ఫీజ్ కడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచంద సంస్థల ఐక్య వేదిక తరుపున ఫైట్ ఫర్ బెస్ట్ సొసైటీ ప్రతినిధులు , ప్రతినిధులు కంది సుజాత, జనగాం రాజేశ్వరి, లెనిన్, గౌస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి నది పుష్కరాలు పుణ్యస్నానాలు ఆచరించాలి..



- ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి

**ఎల్కతుర్తి మే 16 జన సముద్రం న్యూస్**

ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామానికి చెందిన శ్రీ పశుపతినాథ్ స్వామి దేవస్థాన ఆలయ అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి ఓ ప్రకటనలో తెలియజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాలేశ్వరం క్షేత్రంలో సరస్వతి నది పుష్కరాలు ప్రారంభమయ్యాయి ఈ పుష్కరాలు 12 సంవత్సరములకు ఒకసారి రావడం జరుగుతుంది శ్రీ విశ్వావసు నామ సంవత్సరము వైశాఖమాసం తేదీ 15-05-2025 గురువారం నుండి 26-5-2025 సోమవారం వరకు ఈ పుష్కరాలు నిర్వహించబడతాయి కాళేశ్వరం త్రివేణి సంఘమంలో గోదావరి, ప్రాణహిత, తో అంతర్వాహినిగా ప్రవహిస్తూ సరస్వతి నది పుష్కరాలు ప్రారంభమయ్యాయి ఈ నది స్నానాన్ని ఆచరించిన వారికి సకల దోషాలు నిర్మూలమైతాయని భక్తులందరూ ఈ పుణ్య స్నానాలు చేసి పునీతులు కావాలని అలాగే పితృ దేవతలకు పిండ ప్రదానాలు చేసి పుణ్యఫలితాలను పొందాలని, ప్రతి రోజు సాయంత్రం సరస్వతి ఘాట్ లో నవరత్న హారతి కార్యక్రమంలో పాల్గొనాలని అర్చక పురోహితులు సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు.

## ప్రేమ పేరుతో మైనర్ల ట్రాప్...ఆత్మహత్య యత్నాకి పాల్పడిన బాధితురాలు



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.16) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి అవుషాపూర్ లో దారుణం,అక్క చెల్లెను ప్రేమ పేరుతో బ్లాక్ మెయిల్ కు పాల్పడిన అవినాష్ రెడ్డి.ఇంస్టాగ్రామ్ లో పరిచయమై ఫొటోలు,వీడియోలు దిగిన అవినాష్.చివరకు తనకు ప్రియురాలి చెల్లెలు తనకు కావాలంటూ అక్కను బ్లాక్ మెయిల్ చేసిన అవినాష్.ఫోటోలు వీడియోలు చూపించి బెదిరింపులకు పాల్పడిన అవినాష్.ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు తీసుకొని వస్తే ఫోటోలు,వీడియోలు డిలీట్ చేస్తానని చెప్పిన అవినాష్ రెడ్డి.తప్పుని సరి పరిస్థితిలో తీసుకెళ్లి ఇచ్చిన అక్క.ప్రియురాలితో చివరకు చెల్లెను తీసుకరమ్మని చెప్పడంతో ఏం చేయాలో తెలియక ఆత్మహత్య యత్నానికి పాల్పడిన మైనర్.మైనర్ల తండ్రి తిరుమల రెడ్డి పిర్యాదుతో కేసు నమోదు చేసిన ఘట్కేసర్ పోలీసులు.

## యాజమాన్యాలకు అనుకూలంగా ఉండేలా ఇంజనీరింగ్ ఫీజు పెంపు ప్రతి పాదనలు విరమించుకోవాలి

- బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.16)**

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజులు పెంచకుండా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశాడు.శుక్రవారం రోజున ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కాలేజీల ఫీజుల పెంచేందుకు టి ఏ ఎఫ్ ఆర్సీ పతి పాదనాలు సిద్ధం చేస్తుందని తెలిపారు.వాటిని తిరస్కరించాలని కోరారు.బి కేటగిరి సీట్లను కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలని కోరారు.డొనేషన్ల పేర్లతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్న కాలేజీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాడు.ఇప్పటికే ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు అధిక ఫీజులను వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయని పేర్కొన్నారు.ఫీజులను పెంచుతూ పేద,మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులపై భారం మోపుతున్నారని పేర్కొన్నారు.ఇంజనీరింగ్ విద్యను పూర్తిగా వ్యాపారమయంగా మార్చయని తెలిపారు.రాష్ట్రంలోని



పేద విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందకుండా పోతున్నాదని ఆందోళన వ్యక్తం చేశాడు.యాజమాన్యాలకు అనుకూలంగా ఉండేలా ఫీజులను పెంచోద్దని సూచించారు.విద్య వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై ఫీజు భారం మోపకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## భారత త్రివిధ దళాల విజయ ప్రతీక తిరంగా ర్యాలీ

- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.16) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

సుందర కశ్మీరాన్ని భరతమాత నొసటన నెత్తుటి సిందూరంగా మార్చిన సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయాల్సిందేనని 140 కోట్ల గొంతులు ఏకస్వరంతో నినదించిన సమయంలో భారత త్రివిధ దళాల అసమాన ప్రతిభను చాటుతూ ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్ర మూకల పీచమనిచిన సందర్భంగా మన ప్రధాని నరేంద్ర మోదీ మరియు సైనికులకు మద్దతుగా పార్టీలకు అతీతంగా శనివారం సాయంత్రం 5 గంటలకు ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం నుండి వివేకానంద విగ్రహం వరకు నిర్వహించబోతున్న తిరంగా ర్యాలీని వేలాదిగా తరలివెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని




ప్రజలందరినీ కోరుకుంటున్నానని బిజెపి మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.

## జమ్మికుంట విద్యోదయ శ్రీ చైతన్య పాఠశాలపై ఎంఈఓ కి ఫిర్యాదు చేసిన గట్టు సాయిరాం

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 16**

విద్యోదయ పాఠశాల గౌరవ యేబుసి రామస్వామి గారు అకాల మరణం తర్వాత మార్పు చెందిన యజమాన్యం శ్రీ చైతన్య కార్పొరేట్ సంస్థకు వత్తాసు పలుకుతూ ఇంటిగ్రేట్ కావడం జరిగింది అని ప్రచారం చేస్తూ ఓడింగ్ పెట్టుతు విద్యార్థుల తల్లి దండ్రులను తప్పుదోవ పట్టిస్తున్నారు కాబట్టి జమ్మికుంట లో శ్రీ చైతన్య విద్యోదయ పాఠశాల ఉన్నదా లేదా తెలియజేయగలరని లేనిచో, విద్యోదయ పాఠశాల పైన మరియు శ్రీ చైతన్య పాఠశాల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంఈఓ కి ఫిర్యాదు చేసినారు. ఈ సందర్భగా గట్టు సాయిరాం మాట్లాడుతూ జమ్మికుంటలో కార్పొరేట్ విద్యాసంస్థలకు గాని విద్యావ్యవస్థకు గాని ఆస్కారం లేదని అద్భుతమైన విద్యను జమ్మికుంట లోని వివిధ పాఠశాలలు అందిస్తున్నాయని ఎట్టి పరిస్థితుల్లో జమ్మికుంటలో కార్పొరేట్ విద్యా వ్యవస్థ జోక్యాలు చేస్తే సహించే ప్రసక్తి లేదు .అట్టి కార్పొరేట్ విద్యావ్యవస్థకు వత్తాసు పలికే యాజమాన్యాలు ప్రజా ప్రతినిధులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని



హెచ్చరించడం జరిగింది. ఇలాంటి కార్పొరేట్ విద్యాసంస్థల పైన విద్యార్థులు తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని ఇట్టి పాఠశాలలను జమ్మికుంట నుంచి తరిమికొట్టాలని మాట్లాడడం జరిగింది. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు


## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్



**మల్కాజిగిరి, జనసముద్రం 16 మే**

మల్కాజిగిరి నియోజకవర్గం, ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని షిరిడీ నగర్ కాలనీలో 30 లక్షల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్యా ఏఈ శ్రీకాంత్, బాబు, కిషోర్ సత్యనారాయణ కాలని వాసులు రంజిత్ కుమార్,మురళీ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.16) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం నెమరగోముల (బాగ్దాయర) గ్రామంలోని విఎల్ఎన్ ఫంక్షన్ హాల్ లో రాయరావుపేట గ్రామానికి చెందిన గాడి శ్రీనివాస్ - సత్యవతి దంపతుల కుమార్తె అనూష - సాయి కుమార్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.ఈ వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,సంకూరి నాగరాజు,బొర్ర రమేశ్,జక్కినగేష్,పచ్చిమట్ల వంశి గౌడ్,గాడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి ఏర్పాట్లు పూర్తయ్యాక వరుడు జెంపు...?




- పోలీసులను ఆశ్రయించిన బాధిత కుటుంబం...

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 16**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన మధుకర్ రెడ్డి, హైదరాబాద్లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇదే మండలానికి చెందిన ఓ యువతితో మధుకర్ వివాహం ఈరోజు (శుక్రవారం) జరగాల్సి ఉండగా, అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కానీ పెళ్లి జరిగే ముందు రోజు మధుకర్ మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు. ఈ సమాచారం మధుకర్ తల్లి తండ్రులు బాధిత కుటుంబానికి తెలియజేయగా, షాక్ కు గురైన వారు వెంటనే పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పెళ్లి ఏర్పాట్లలో భాగంగా వరుడు వదువు పక్షం నుంచి ఇరవై గుంటల భూమి, పది లక్షల రూపాయల విలువైన బంగారం, ఆరు లక్షల నగదు కట్నంగా తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. ప్రస్తుతం వరుడు మరియు అతని కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి అదృశ్యమయ్యారు. బాధితులు బాధ్యతవహించి న్యాయం చేయాలని పోలీసులు కోరుతున్నారు.

## ఘట్కేసర్ గట్టు మైసమ్మ ఆలయంలో చోరీ

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.16) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గట్టు మైసమ్మ ఆలయంలో గురువారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు.గట్టు మైసమ్మ ఆలయంలో తాళాలు పగలగొట్టి ఆరు హుండీలను ఎత్తుకెళ్లారు.రెండు హుండీలను పక్కనే ఉన్న చెట్ల పొదల్లో పడేసి,మిగిలినవి ఎత్తుకెళ్లారు.రెండు నెలలుగా లెక్కించని ఆలయ ఆరు హుండీలలో ఉన్న నగదు దోచుకెళ్లారు.ఆలయ కార్య నిర్వాహణ అధికారి భాగ్యలక్ష్మి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి క్లూస్ టీం సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినం అవగాహన ర్యాలిని ప్రారంభించిన జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి

**జనసముద్రం న్యూస్ : మే 16 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

పెద్దపల్లి జిల్లా యందు శుక్రవారం రోజు 16 మే 2025 నాడు జాతీయ డెంగ్యూ నివారణ దినం ను పురస్కరించు కొని అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి. జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి, పెద్దపల్లి జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి అయ్యప్ప టెంపుల్ కూడలిలో మానవహారం నిర్వహించి డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలు చేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి గారు మాట్లాడుతూ ఇంకో 15 రోజులలో వర్షా కాలం ప్రారంభం కానుంది అని దోమలు పెరిగే అవకాశం ఉన్నదని అన్నారు. దోమల ద్వారా డెంగ్యూ మరియు ఇతర కీటక జనిత వ్యాధులు రాకుండా దోమల వృద్ధిని హరికట్టుటకు వివిధ ప్రభుత్వ శాఖలను ముఖ్యంగా మున్సిపాలిటీ , గ్రామ పంచాయితీ సిబ్బంది ని ప్రజలను భాగసౌమ్యం చేస్తూ వివిధ కార్యాక్రమముల ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టుటకు, దోమల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమమును ముందుకు తీసుకేళ్తున్నామని అన్నారు. ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పంచాయితి సిబ్బంది సమిష్టిగా ప్రజలు ప్రతి





మంగళవారం , శుక్రవారం రోజులలో డ్రైడే పాటించునట్లు చేయాలి అని అన్నారు. దోమలు గుడ్లు పెట్టకుండ ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూడాలని, నీటి పాత్రలు, ట్యాంక్ లను మూసి వుంచాలి అని అన్నారు. వ్యక్తిగతంగా కూడా దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పగిలిన డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు, సీసాలు, కూలర్లలలో నీరు నిల్వ వున్న దోమలు గ్రుడ్లు పెట్టును. కావున వాటిని తోలగించాలని అన్నారు. జ్వరము వచ్చిన యెడల దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ లలో రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలను కోరారు. డెంగ్యూ జ్వరం వచ్చిన వ్యక్తిని కుట్టిన దోమ ఆరోగ్య వంతమైన వ్యక్తిని కుట్టినచో ఈ వ్యాధి సోకుతుంది. కావున జ్వరం వచ్చిన వ్యక్తిని దోమలు కుట్ట కుండా జాగ్రత్త పడాలి, అందుకు దోమ తెరలు కట్టిన మంచం లో పడుకోవాలి అని ఇది డెంగ్యూ వ్యాప్తిని అరికట్టడానికి చాలా ముఖ్యం అని అన్నారు. డెంగ్యూ జ్వరం వచ్చినాక ఆసుపత్రులకు ఖర్చు పెట్టడం, వ్యాధి తగ్గుతోందా లేదా అనే వత్తిడికి గురి కావడం, కుటుంబం పై ఆర్థిక భారంకు గురికి అయ్యే బదులు కిటికీలకు దోమ తెరలు (మెష్)లను బిగించు కోవాలి అని అన్నారు. అలా దోమ కాటు నుండి రక్షణ పొందాలి, తద్వారా వచ్చే వ్యాధుల బారిన పడకుండా చూసు కోవాలి అని ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమములో డాక్టర్ బి. శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ ఆర్ .రాజమౌళి ప్రోగ్రాం అధికారి, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారి, ఎస్.వేంకటేశ్వర్లు, డిప్యూటీ డెమో, కె. రమేష్, డి.పి.ఎమ్.ఒ., టి. రాజేశం, యం.పి.హెచ్.ఇ.ఒ., పి. రవీందర్, బి. అంజయ్య, సబ్ యూనిట్ అధికారులు, సి.హెచ్. శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు, రాఘవాపూర్ , రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు, యం.పి.హెచ్.ఎ (ఫిమేల్), (మేల్), ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు గులాబిపువ్వు ఇచ్చి కృతజ్ఞతలు తెలిపిన డీ ఎం కవిత







**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.16) జనసముద్రం న్యూస్ ఘట్ కేసర్:-**
ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఆర్టీసీ మర్యాద దినోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత గులాబీ పువ్వులను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఘట్ కేసర్ ఆర్టీసీ బస్టాండులో శుక్రవారం మర్యాద దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గులాబీ పువ్వులను ఇచ్చి సన్మానించారు.ఆర్టీసి బస్సు సురక్షితంపై అవగాహన కల్పించారు.బస్సు ఎక్కేటప్పుడు,దిగేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) చంద్రమౌళి,ప్రయాణికులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గాదె దంపతులు



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.16) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం నెమరగోముల (బాగ్దాయర) గ్రామంలోని విఎల్ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గాడి శ్రీనివాస్ - సత్యవతి దంపతుల కుమార్తె అనుష - సాయి కుమార్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాదె కవిత నరేందర్ రెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట కిషన్ రావు,తూపెల్లి రవి కుమార్ రెడ్డి,నాయకులు సంకూరీ గణేష్,రాయరావు పేట మాజీ గ్రామశాఖ అధ్యక్షులు అయిలేష్,నాయకులు పంజాల ఈశ్వర్ గౌడ్,గాడి భాస్కర్,రమేష్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాల్సిందే

- సిపిఐ నేతలు పోలీసులు
- పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు మేమే పంచుతం
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 16**

"హుజురాబాద్ పట్టణంలోని గణేష్ నగర్ లో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. భారీగా పోలీసు బలగాలు మోహరించి బందోబస్తు ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా గంటపాటు హుజురాబాద్ లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ర్యాలీ వద్దకు వచ్చి తాహసిల్దార్ కనకయ్య సీపీఐ నాయకులు నుంచి వినతిపత్రం స్వీకరించారు. నెల రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. అనంతరం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి లు మాట్లాడుతూ... హుజురాబాద్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గత ప్రభుత్వం పంపిణీ చేయకపోగా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ కు పలుమార్లు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో తమ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు పెంచాలని ఆందోళన కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన, నిరాశ్రయులైన పేదలకు హుజురాబాద్ పట్టణంలో నిర్మించిన 570 ఇళ్లను తక్షణమే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లలో నాలుగు చక్రాల వాహనాలు ఉంటే



అనర్హులుగా ప్రకటించడం శోచనీయమన్నారు. నెల రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులకు పంచని యెడల ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి గారు జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్, బోయిని అశోక్, పైడిపల్లి రాజు, పంజాల శ్రీనివాస్, మహిళా సమైక్య రాష్ట్ర నాయకురాలు మల్లక్క జిల్లా కౌన్సిల్ సభ్యులు రామరపు వెంకటేష్, మహిళ సమైక్య జిల్లా కార్యదర్శి గరిగే శారద హుజురాబాద్ మండల కార్యదర్శి గోవిందుల రవి ,పట్టణ కార్యదర్శి గరిగె రాములు ,మండల కౌన్సిలింగ్ కేశబోయిన రాము ,లంకదాసరి కళ్యాణ్ ,అనిశెట్టి చంద్రయ్య, పట్టణ నాయకులు బొడ్డు రాజు, వంకాయల లక్ష్మి, సప్న, రమ, దుర్గం మమత, దుర్గం తిరుమల, లక్ష్మి, సునీత, అనిత, చదల్ల లక్ష్మి, దాసరి లక్ష్మి, పులి మల్లమ్మ, రేపల్లి కోమల, మంజుల, నల్లగొండ రజిత,పర్లపెల్లి భారతి, శనిగరపు గిరిజ, కడుమంగ్గి యాదమ్మ, ఇల్లందుల సౌమ్యసిరిసిల్ల రాధా, స్వరూప, దాసరి విజయ, కనకలక్ష్మి, దాసరి లావణ్య, రమ, శారద, దుంగట్టు యాదయ్య కొమురమ్మ, రాజేందర్, దాసరి రాజేష్, రాజేందర్, పొత్తుల రాజు, లావణ్య, రమ్య, హన్మియ, గారిగే చంద్రకళ, కొలుగురి లక్ష్మి, మమత, మొరె పుష్పలత, మధునమ్మ, మాతంగి లక్ష్మి, శారదమ్మ, కోలుగురి ప్రవీణ్, నల్లగొండ లక్ష్మి, రాధా, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరులకు శిక్షణ కార్యక్రమం




- యాదవ్ అంటే నమ్మకం

**జనసముద్రం న్యూస్ : మే 16 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి గొర్రెల పెంపకం దారులకు శాస్త్రీయ పద్ధతిలో పెంపకంపై శుక్రవారం రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక అమర్చంద్ కళ్యాణ్ మండపంలో జాతీయ మాంస పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల గొర్రెల కాపరులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పశువర్ధక శాఖ ఐ కార్ డైరెక్టర్ బర్ బుద్దే తో కలిసి మాట్లాడుతూ... యాదవులు అంటే నమ్మకం అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. గొల్ల కురుమలు ఐక్యతగా ఉండి సంఘటితంగా ఉండాలన్నారు. యాదవుల ఉన్నతికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రస్థాయి పశువర్ధక శాఖ అధికారులు శాస్త్రవే త్తలు బసవరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి శంకర్ గొర్రెల కాపరులకు గొర్రెల పెంపకంలో ఆధునిక పద్ధతిలో పాటించవలసిన మెలుక్కోవలను వివరించారు. అనంతరం గొర్రెల కాపరులకు ఎమ్మెల్యే గొర్రెలకు మెడిసిన్ కిట్టు తో పాటు గొర్రెల కాప రులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్, సీఐ ప్రవీణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, పర్వతాలు యాదవ్ గంటరాములు యాదవ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు. అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు. గొర్రెల కాపర్లు పాల్గొన్నారు.

# రాజకీయ పబ్బం గడుపుకోవడానికే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై ఆరోపణలు.

- 16 నెలల కాంగ్రెస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధి.
- ఎమ్మెల్యే పై చౌక బారు విమర్శలు చేస్తే సహించేది లేదు.
- నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ.

**మహేశ్వరం, మే 16, జన సముద్రం న్యూస్ :**

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గం ఉపాధ్యక్షుడు లక్ష్మి నరసింహారెడ్డి, సహకార బ్యాంకు చైర్మన్ మంచె పాండు యాదవ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లోనే జరిగిన అభివృద్ధి ఇప్పటికీ కనిపిస్తుంది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క పని జరగడం లేదని ఆయన అన్నారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో అవినీతి పెరిగిపోయి అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో జల్ పల్లి, మీర్ పేట్, బడంగ్ పేట్, ఆర్మేపురం, తుక్కుగూడ , మహేశ్వరం, కందుకూరు మండలాలు సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజలలో విశ్వాసం కోల్పోవుతున్నందునే అక్కసుతో ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పై నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌకబారు విమర్శలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.



తెలంగాణకు అప్పులు పుట్టడం లేదని తెలంగాణ నాయకులను ఒక దొంగల లెక్క చూస్తున్నారని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి పాలనపై పట్టు లేకనే చేతులెత్తేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం జరిగిందని ఆయన ధ్వజమెత్తారు. నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచి తన స్వార్థం కోసం టికెట్ ను అమ్ముకుని నీచ రాజకీయాలకు పాల్పడే నాయకుడు దేప భాస్కర్ రెడ్డికే చెల్లుతుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎన్నికలు నిర్వహించే దమ్ము లేదని ఎన్నికలు నిర్వహిస్తే ఎక్కడ ఓడిపోతామనే భయంతోనే ఎన్నికలకు దూరంగా ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి మహేశ్వరం నియోజకవర్గాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేస్తారనే నమ్మకంతోనే భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన సబితా ఇంద్రారెడ్డిని మాటిమాటికి రాజీనామా చేయాలని అనడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటైపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. స్థాయిని మరిచి ఎమ్మెల్యే పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై అవాక్కులు, చవాక్కులు మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, నాయకులు ఆనందం, మునగపాటి నవీన్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, దుడ్డు కృష్ణ యాదవ్, మహేష్, సిద్ధులు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# నాలా పూడిక తీత పనులను పరిశీలించిన కార్పొరేటర్




**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 17**

కూకట్పల్లి ఫతేనగర్ డివిజన్ పరిధిలో వివిధ బస్తిలకు కాలనీలకు అనుకొని ఉన్న నాలా పూడికతీత పనులను శుక్రవారం నాడు కార్పొరేటర్ అక్షయ లోని నాగార్జున కాలనీలో పనులను పరిశీలించడం జరిగింది. వచ్చే వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని లోతుగా పూడిక తీతను తీయాలని కాంట్రాక్టర్కు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ రాధాకృష్ణ శశిధర్ సురేంద్రనాయుడు పాల్గొనారు

# వీధి మూల చివర్లో ఇచ్చే రేషన్ పంపిణీకి ఇక మంగళం



**పల్నాడు బ్యూరో జనసముద్రంన్యూస్, మే 16.** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయానికి సిద్ధమైంది. గత ప్రభుత్వంలో ప్రతి ఇంటి వద్దకు రేషన్ పంపిణీ చేసే యంత్రాలను ఆపివేసేందుకు కాసరత్తు చేస్తుంది.ఇప్పటికే ఈ మేరకు సంకేతాలు ఇచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు కార్యాచరణ ప్రారంభించింది. అటు రేషన్ డీలర్లు ఇంటి కే రేషన్ సరఫరా చేసే వాహనాలను రద్దు చేయాలని కోరుతున్నారు. ఇటు ఎండీయూ ఆపరేటర్స్ తమకు వచ్చే ఏడాది వరకు అవకాశం ఇవ్వాలని పట్టు బట్టుతున్నారు. దీంతో, ఈ నెల 20న జరిగే మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## వాహనాలు ఏం చేద్దాం

వైసీపీ ప్రభుత్వ హాయంలో రేషన్ ను ఇంటి వద్దే పంపిణీ చేసేందుకు ప్రత్యేకంగా వాహనాల ద్వారా డెలవరీ వ్యవస్థను ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ వ్యవస్థ రద్దు చేయాలని భావించింది. ఇందులో భాగంగా పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో ఆ శాఖ ఉన్నతాధికారులు రేషన్ డీలర్ల సంఘాల ప్రతినిధులతోనూ, ఎండీయూ ఆపరేటర్స్ (ఎండీయూ ఆపరేటర్స్) సంఘ నాయకులతోనూ విడివిడిగా చర్చలు జరిపారు. రేషన్ సరుకుల పంపిణీ కోసం ఎండీయూ వాహనాలను కొనసాగించాలా.. వద్దా అనే అంశం పైన రెండు వైపులా అభిప్రాయ సేకరణ చేసారు. ఎండీయూ ఆపరేటర్లు, రేషన్ డీలర్లు భిన్నమైన అభిప్రా యాలను వెల్లడించినట్లు తెలుస్తోంది.

## భిన్న వాదనలు

ఎండీయూ వాహనాలను ప్రవేశపెట్టిన తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని రేషన్ డీలర్లు ఆరోపిస్తున్నారు. వాహనాలను ఇప్పటికిప్పుడు నిలిపివేస్తే తామంతా వీధిన పడతామని ఎండీయూ ఆపరేటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తమతో కుదుర్చుకున్న ఒప్పం దం 2027 జనవరితో ముగుస్తుందని, అప్పటి వరకు రేషన్ వాహనాలను కొనసాగిస్తే.. ఈలోగా ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను చూసుకుంటామని ఎండీయూ ఆపరేటర్ల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలోని ఎండీయూ ఆపరేటర్లందరి ఏకాభిప్రాయంతో వారంలోగా ఏదో ఒక నిర్ణయం చెప్పాలని ఆపరేటర్ల ప్రతినిధులకు మంత్రి సూచించినట్లు తెలుస్తోంది. దీంతో, మరో విడత చర్చల తరువాత తుది నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న కొమెర దుర్గారావు



**జనసముద్రంన్యూస్, మే 16, మాచర్ల** పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన మంజుల వెంకట్రావు కుమారుడు చంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకల్లో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు ముఖ్య అతిథిగా పాల్గొని మంజుల వెంకట్రావు కుమారుడు చంద్ర కి కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వెనుకబడిన మాచర్ల ను ఆదుకోండి



- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టీడీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్, మే 16, మాచర్ల, వెల్దుర్తి** వెలగపూడి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పలువురు టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మాచర్ల నియోజకవర్గంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవాలయం, మాచర్ల మరియు సత్రశాల మల్లేశ్వర స్వామి దేవాలయాలను అభివృద్ధి చేయాలని కోరడమైనది. అలాగే నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనాల స్థానంలో నూతన భవనాల నిర్మించాలని మరియు కారంపూడి మరియు మాచర్ల మండలంలో నూతన పశువైద్యశాలలు కేటాయించాలని కోరడమైనది. సిఎం నుండి కలిసిన వారిలో పంగులూరి పుల్లయ్య , పంగులూరి అంజయ్య , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

# జాతీయ సమ్మె వాయిదా! ప్రకటన



**జనసముద్రం న్యూస్, విశాఖపట్నం, మే 16** ఈనెల 20వ తేదిన సార్వత్రిక సమ్మె జూలై 9న నిర్వహించాలనికేంద్ర కార్మిక సంఘాల నేతలు గురువారం సమావేశమై మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈనెల 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మెను జూలై 9 కి వాయిదా వేయాలని నిర్ణయించారు. దేశం ఇంత తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పటికి, కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తూ, లేబర్ కోడ్స్ అమలును దూకుడుగా ముందుకు తీసుకెళ్తోందని విమర్శించారు కార్మికుల పని గంటలను పెంచు తొందని ఆగ్రహం వ్యక్తం చేశారు కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు అని అన్నారు. తాత్కాలిక వాయిదా కార్మికులు గమనించాలన్నారు.

# దొంగలు హల్ చల్... రెండు ఇళ్లలో చోరీ

- విలువైన ఆభరణాలు, నగదు మాయం



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 16.** యడ్లపాడు గ్రామంలో అర్ధరాత్రి దొంగలు రెచ్చిపోయారు. రెండు ఇళ్లను లక్ష్యంగా చేసుకుని భారీగా చోరీ చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. బాధితుల వివరాలు, పోలీసుల ప్రాథమిక విచారణ ఆధారంగా ఈ ఘటన గురువారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో చోటుచేసుకున్నట్లు గుర్తించారు.గ్రామానికి చెందిన నరవారి హనుమాన్ సింగ్ అనే గృహ యజమాని తన వృత్తి నిమిత్తం వాహన డ్రైవర్‌గా వెళ్లి అర్ధరాత్రి ఇంటికి చేరగా, తలుపు తాళం పగలగొట్టబడిన దృశ్యం కనిపించింది. లోపలికి వెళ్లి చూశాడో లేదో, ఇల్లు మొత్తం చిందరవందరంగా మారిన దృశ్యం చూసి చోరీ జరిగినట్టు అర్థమై పోలీసులు సమాచారం అందించాడుబాధితుడు హనుమాన్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం కుటుంబ సభ్యులంతా పని నిమిత్తం ఊరికి వెళ్లిన నేపథ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలోనే ఈ దోపిడి జరిగిందని తెలిపాడు. ఈ చోరీలో ఇంట్లోనీ రూ.20 వేల నగదు, 50 తులాల వెండి ఆభరణాలు, 9 గ్రాముల బంగారు ఆభరణాలు, పిల్లల ఉంగరాలు, చెవి దిద్దులు వంటి విలువైన వస్తువులను అపహరించినట్లు గుర్తించినట్లు వెల్లడించాడు.ఇక ఇదే సమయంలో ఇంటి ఎదురుగా ఉన్న దండ ప్రమీల గారింట్లో కూడా దుండగులు చోరీ ప్రయత్నం చేసినట్లు సమాచారం. తాళం పగలగొట్టి లోపలకి వెళ్లినా, అక్కడ విలువైన వస్తువులు కనిపించకపోవడంతో దొంగలు అక్కడి నుంచి వెళ్లిపోయినట్టు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ప్రమీల గారు గ్రామంలో లేరు. కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా ఆమెను సంప్రదించి వివరాలు సేకరించారు. సమాచారాన్ని అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలాలకు చేరుకుని క్లూస్‌టీమ్ సహాయంతో ఆధారాలను సేకరిస్తున్నారు.రెండు ఇళ్లలో కూడా ఒకే విధంగా తాళాలు పగలగొట్టిన విధానం చూసి ప్రొఫెషనల్ దుండగులు అయి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.గ్రామంలో ఇటువంటి దొంగతనాలు పెరుగుతుండటంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. రాత్రి సమయంలో గస్తీ పెంచాలని, విచారణను వేగవంతం చేసి దోషులను తక్షణమే పట్టుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

# పరిశీలించండి , శుభ్రపరచండి , మూతలు పెట్టండి.

- ఘనంగా జాతీయ డెంగ్యూ డే నిర్వహించిన కె పి చారి.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 16.** ది.16.05.2025 నాడు జాతీయ డెంగ్యూ డే సందర్భంగా మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు డాక్టర్ కె.పి చారి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది ఇతర అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా వారితో డాక్టర్ కెపి చారి ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కెపి చారి ప్రసంగిస్తూ డెంగ్యూ కి సంబంధించిన పలు సూచనలు చేశారు. నీటిని శు భ్రపరుచుకోవడం, ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని ఇటువంటి దోమలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అవసరమైతే దోమతెరలు ఉపయోగించుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా యూనిట్ అధికారులు, డి లక్ష్మయ్య, సిహెచ్ శ్రీనివాసరావు, సూపర్వైజర్ నాగేశ్వరరావు, మహిళా ఆరోగ్యకర్తలు, ఆశ వర్కర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సిహెచ్ ఓల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలి : ఏ ఐ టి యుసి ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్





- 19వ రోజుకు చేరిన సమ్మె

**జనసముద్రంన్యూస్, మే 11, పల్నాడు జిల్లా, నర్సరావుపేట** నర్సరావుపేట పట్టణంలో సిహెచ్ఓ లు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 19వ రోజుకి చేరుకుంది. ఈ సమ్మె లో పాల్గొన్న ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ.. విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో గత 7 సంవత్సరాలుగా ప్రజలకు పంచాయితీ పరిధిలో ఆరోగ్య సేవలను అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కు ఆర్థికంగా,అర్థికేతర సమస్యల పరిష్కారం, రావాల్సిన బెనిఫిట్స్ కోసం చెప్పట్టిన సమ్మె 19వ రోజుకు చేరడం అయింది. డిమాండ్స్ అయిన.. 6 సంవత్సరములు నుండి పనిచేస్తున్న సీహెచ్ఓస్ లను రెగ్యులర్ చేయడం, ఎన్ హెచ్ఎం 23% హైక్ అమలు చేయడం,ఇంక్రిమెంట్ పాలసీ ప్రారంభించడం, ఈపిఎఫ్ఓ బెనిఫిట్ ను పునరుద్ధరించడం, ఎక్స్ గ్రేషియా పాలసీ అమలు చేయడం,నిర్దిష్టమయిన జాబ్ చార్ట్ అమలు చేయడం మరియు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెలు మరింత ఉధృతంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడతాం అని ఏపీఎంసీఏ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.అదే విధంగా సమస్యల పరిష్కారం కోసం గౌరవ హెల్త్ మినిస్టర్ గారి దగ్గరికి పోతే ,జాబ్ తీసేస్తాం ,మీరు కాంట్రాక్టు ఉద్యోగులు అని బెదిరింపు దోరణిలో, సిహెచ్ఓ ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మాటలను అసోసియేషన్ తరుపున ఖండిస్తున్నాం అని ,తన మాటలను వెంటనే వెనిక్కి తీసుకోవాలని,చర్చలు జరిపి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. జిల్లా నాయకులు సాగర్,రాము,అనుపమ,మస్తాన్,శివ, కోటి, కమల, మధు, భాగ్య, విక్రమ్, ఆసిఫ్, శ్రీనివాసరావు, గాంధీ స్మారక సమితి వ్యవస్థాపకులు ఈదర గోపీచంద్, ఏఐటియుసి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వైదనవెంకట్, చక్రవాకం సత్యనారాయణ, రాజు, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

# ఏపీలో సినిమా టికెట్ల ధరల ఖరారుపై కమిటీ ఏర్పాటు



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 16.** ఏపీ ప్రభుత్వం సినిమా టికెట్ల ధరల ఖరారుపై ఓ కమిటీ ఏర్పాటు చేసింది. హోంశాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో నలుగురు సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో సమాచార శాఖ కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శి, సినీ నిర్మాత వివేక్ కుచిభట్ల సభ్యులుగా ఉంటారు. సినిమా టికెట్ ధరలు పెంచాలనిగతంలో హైకోర్టులో పిటీషన్ దాఖలైన నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలతో కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులజారీ చేశారు.

# వినుకొండలో తిరంగా యాత్రను ప్రారంభించిన లిప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 16.** పాకిస్తాన్ ఉగ్రమూకల పీచమణిచేందుకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో ఎన్డీఏ పక్షాలు చేపట్టిన తిరంగా యాత్ర లో భాగంగా శు క్రవారం వినుకొండ మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభమైన తిరంగా యాత్రకు ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు లి పాల్గొని ప్రారంభించారు. లిశివయ్య స్తూపం, కారంపూడి రోడ్డు, సురేష్ మహల్ రోడ్డు మీదగా తిరంగా యాత్ర మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుంది. కార్యక్రమంలో జీడీసీసీ చైర్మన్ లిమక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల19న మట్టపల్లి ఆర్యవైశ్య సత్రం నందు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ స్థాపన



**జనసముద్రంన్యూస్ , మే 16, కారంపూడి** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణం లోని శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి మహా క్షేత్ర ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం కి సంబంధించిన కమిటీ సభ్యులను మరియు చందా దాతలను, ఇతర సహాయ సహకారాలు అందించిన దాతలను ఈనెల 19న సోమవారం ఉదయం 9:24 ని.లకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ స్థాపనకు శుభ ముహూర్తము న పూజా కార్యక్రమాలు నిర్వహించి సాముహిక కుంకుమార్చన పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగును. కావున అందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని మట్టపల్లి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్ర కమిటీ వారు కారంపూడి విచ్చేసి పై కార్యక్రమాల్లో పాల్గొని అమ్మ కృపకు పాత్రులై తరించవలసినదిగా తెలిపారు.

# ఏపీలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదల

- **ఐదేళ్లు సర్వీస్ పూర్తయితే బదిలీ చేయాల్సిందే గైడ్లైన్స్ ఇవిగో**

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 16.**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగాలకు బదిలీలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది మే 16 నుంచి జూన్ రెండో తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని తరలిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు పోస్టింగులకు సంబంధించిన మార్గదర్శకాలను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేశారు.ఏపీలో జూన్ 3వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మే 16 నుంచి జూన్ 2లోగా బదిలీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. తాజా బదిలీల నుంచి ఉపాధ్యాయులు, పోలీసులు, ఎక్సైజ్ సిబ్బందిని మినహాయించారు.మే 31వ తేదీ నాటికి ఒకేచోట ఐదేళ్ల పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా వారు పనిచేసే స్థానాల నుంచి బదిలీ కావాల్సి ఉంటుంది. ఐదేళ్లు పూర్తికాని ఉద్యో గులు కూడా బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.ఏడాదిలోపు అంటే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులను బదిలీ చేయరు. వారు ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నా ప్రస్తుత స్థానంలోనే కొనసాగిస్తారు. రిటైర్మెంట్ దగ్గర పడిన అభ్యర్థులు స్వయంగా కోరుకున్నా, పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చు.ఉద్యోగి బదిలీ కోసం ఒక చోట అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్నియూనిట్గా పరిగణిస్తారు. ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం గ్రామంలో ఎక్కడ ఏ స్థాయిలో పనిచేసినా ఒకే యూనిట్గా పరిగణిస్తారు.ఒకే కార్యాలయం అనే నిర్వచనం ఐదేళ్ల నిబంధనకు వర్తించదు.ఉద్యోగుల బదిలీల్లో కంటి చూపు సమస్యలు ఉన్నవారికి తొలి ప్రాధాన్యం ఇస్తారు.మానసిక వైకల్యం ఉన్న పిల్లల్ని కలిగి ఉన్న ఉద్యోగులకు వారికి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్న నగరం, పట్టణానికి బదిలీ కోరితే ప్రాధాన్యమిస్తారు.గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.ఉద్యోగితో పాటు , ఉద్యోగి జీవిత భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరోసర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే వైద్య సదుపాయాలున్న చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇస్తారు. కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహిళా ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.పదోన్నతిపై బదిలీ తప్పనిసరి పదోన్నతి పొందాల్సిన ఉద్యోగులు తప్పనిసరిగా ప్రస్తుత స్థానం నుంచి బదిలీ అవుతారు.బదిలీ కావాల్సిన స్థానంలో పదోన్నతికి సంబంధించిన పోస్టు లేకపోతే మాత్రమే ప్రస్తుత స్థానంలో కొనసాగుతారు.దృష్టి సమస్యలు ఉన్న ఉద్యోగులను బదిలీ నుంచి మినహాయిస్తారు.ఉద్యోగి స్వయంగా బదిలీ కోరితే, సాధ్యమైనంత వరకు వారు ఎంపిక చేసుకున్నచోట ఖాళీ ఉంటే అవ కాశం కల్పించవచ్చు. దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగు లైతే, వారిని ఒకేచోట లేదా దగ్గరగా ఉండే చోట్ల నియమించేలా బదిలీ చేయాలి. ఏజెన్సీలకు ప్రాధాన్యత.. నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీలను మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీల భర్తీ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని మార్గ దర్శకాల్లో సూచించింది. ఐటీడీఏల్లో ఉద్యోగుల బదిలీలు పూర్తైన తర్వాత నాన్-ఐటీడీఏ పోస్టులు నింపాలి. ఐటీడీఏ ప్రాంతాలతోపాటు మారుమూల, వెనకబడిన ప్రాంతాల్లోని ఎక్కువ ఖాళీలున్న ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఐటీడీఏ ప్రాంతాల్లోని లోకల్, జోనల్ క్యాడ ర్లలో పనిచేసే ఉద్యోగుల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారిని ఎంపిక చేసుకున్న స్టేషన్ కు బదిలీ చేయొచ్చు. ఏజెన్సీ ప్రాంతాల్లో 50 ఏళ్లలోపు వారినే నియమించాల్సి ఉంటుంది. ఐటీడీఏ ప్రాంతాల్లో ఇప్పటి వరకు పనిచేయని వారిని, మైదాన ప్రాంతాల్లో వాళ్ళు పని చేసిన కాలాన్ని అవరోహణ క్రమంలో పరిగణలోకి తీసుకుని ఏజెన్సీ ప్రాంతాలకు బదిలీ చేయాలి. ఐటీడీఏ ప్రాంతం నుంచి బదిలీ అయిన వారి స్థానంలో... బదిలీపై వచ్చే అధికారి రిపోర్ట్ చేసిన తర్వాతే వారిని రిలీవ్ చేస్తారు. నాన్ ఐటీడీఏ ప్రాంతం నుంచి ఐటీడీఏ ప్రాంతంలో పోస్టింగ్ పొందిన ఉద్యోగులు గడువులోపు రిపోర్ట్ చేయాలి. అలా చేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు. ఉద్యోగ సంఘాల నేతలకు అవకాశం గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్/మండల స్థాయి నేతలకు మూడు టర్మ్లకు మినహాయింపు ఉంటుంది. ఆఫీస్ బేరర్లకు మూడు విడతలు పూర్తయ్యే వరకు లేదా ఒకే స్టేషన్లో 9 ఏళు పూర్తయ్యే వరకు కానీ బదిలీ చేయకూడదు. తాలూకా, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్ల జాబితా సంబంధిత కలెక్టర్ ద్వారా హెచ్ఓడిలకు పంపాల్సి ఉంటుంది. రాష్ట్ర సంఘం జాబితాను జీఏడీ ద్వారా మాత్రమే రాష్ట్రస్థాయి హెచ్ఓడీలకు పంపాల్సి ఉంటుంది. ప్రతి శాఖలో బదిలీల కోసం అంతర్గత కమిటీలను ఏర్పాటు చేసి, అభ్యర్ధనలు పరిశీలించి ఉన్నతాధికారికి తగిన సిఫార్సులు చేయాలి. బదిలీ ప్రక్రియకు ఆయా విభాగాధిపతులే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. బదిలీ ప్రక్రియ పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా వివాదాలు, ఫిర్యాదులకు తావు లేకుండా చేయాల్సిన బాధ్యత విభాగాధిపతులపై ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే వాటిని తీవ్రంగా పరిగణిస్తారు.

## సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ రీ - సర్వే, సివిల్ సప్లయస్,రెవెన్యూ సమస్యల పై పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే సమీక్ష సమావేశం



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 16.**
పల్నాడు జిల్లా, 16 మే,2025. : పల్నాడు జిల్లా పరిధిలోని సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న రెవెన్యూ అధికారుల తో జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలోని రీ – సర్వే, సివిల్ సప్లయస్, మరియు రెవెన్యూ సమస్యలపై క్షుణ్ణంగా మాట్లాడారు. రెవెన్యూ సమస్యలలో ఏ ఒక్కటి ఆలస్యం జరిగిన సంబంధిత రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటానని, సమస్యలు ఉత్పన్న మైనప్పుడు వెంటనే రెవెన్యూ డివిజన్ అధికారి దృష్టికి తీసుకురావాలని, అక్కడ పరిష్కారం కాని పక్షంలో తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కార మార్గం చూపుతామని ఆయన పేర్కొన్నారు.సివిల్ సప్లయస్ విధానంలో రెవిన్యూ తహాశీల్దార్లు ఎక్కడ ఆరోపణలు రాకుండా రేషన్ బియ్యాన్ని సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని, సివిల్ సప్లయిస్ పంపిణీ విషయంలో ఎక్కడ ఆరోపణలు రాకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

## ఒంటిమిట్ట రెవెన్యూ లో చిత్ర విచిత్రాలు.... దొంగే దొంగ అన్నట్లు ఉంది



- **అధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు చేపట్టాలి**

**రాచగుడిపల్లి గ్రామస్తుల ఫిర్యాదు**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ,మే 16 :**
ఒంటిమిట్ట మండల రెవెన్యూ తాహసిల్దార్ కార్యాలయంలో చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి. ఇటీవల మండల పరిధిలోని రాచగుడిపల్లి పంచాయతీ పరిధిలోని రాచగుడిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ పరిధిలో ఉన్న సుమారు 15 సెంట్లు స్థలాన్ని ఇటీవల ఆ గ్రామానికి చెందిన కత్తి నరసింహ అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించి చుట్టూ స్తంభాలు నాటి కంచి వేయడం జరిగిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల రెవెన్యూ అధికారిని ఏ వి రమణమ్మకు ఫిర్యాదు చేయడం జరిగింది. అంతేకాకుండా ఆ గ్రామానికి చెందిన ప్రస్తుత ఎంపీటీసీ ఇన్చార్జి మండల పరిషత్ అధ్యక్షురాలు లక్ష్మీదేవి భర్త నల్లగుండు సుబ్బారెడ్డి గ్రామస్తుల తో కలిసి తహసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు పై ఆలస్యంగా స్పందించిన తహసిల్దార్ విఆర్ఓ, ఆర్ ఐ, ల ద్వారా విచారణ జరిపించి కత్తి నరసింహ ఎలాంటి పత్రాలు లేకుండా ఆక్రమణ చేసిన విషయం వాస్తవమేనేని ధ్రువీకరించుకోవడం జరిగింది. ఈ మేరకు కత్తి నరసింహ పై మండల మెజిస్ట్రేట్ హెూదాలో తహసిల్దార్ రమణమ్మ ఒంటిమిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు%ఖ/ 329,324( 4) దీచీూ-2023ఃట3 శీట ్రాఖ్రూ ాూఫ్% కింద కేసు నమోదు చేశారు. కాగా విచిత్రంగా పోలీసులు కేసు నమోదు చేసిన పిదప దొంగే దొంగ అన్నట్లు, ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని ఆక్రమించిన ఆక్రమణదారుడు కత్తి నరసింహ నలుగురు గ్రామస్తులతో కలిసి మండల రెవెన్యూ అధికారికి, తనపై ఫిర్యాదు చేసిన నల్లగొండ సుబ్బారెడ్డి 80 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు ఆరోపించారు. కాగా శుక్రవారం ఈ ఆక్రమణల పర్వం మరో కొత్త మలుపు తిరిగింది. రాజుగుడి పల్లి గ్రామానికి చెందిన సుమారు 20 మంది పైబడి గ్రామస్తులు పాఠశాల స్థలాన్ని ఆక్రమించిన కత్తి నరసింహపై అతని అనుచరులైన మరో నలుగురు ఆక్రమించిన భూముల ఫోటోలు మరియు వివరాలతో కూడిన ఫిర్యాదును ఆదరణతో సహా మండల తహసిల్దార్ రమణమ్మకు సమర్పించారు. తహసిల్దార్ కొందరు వైసీపీ నాయకుల మాటలు మేరకు ఆక్రమణదారులపై వెంటనే చర్యలు తీసుకోకపోవడంతో ఆక్రమణధారైనా కత్తి నరసింహ ఇతరులపై అనవసర నిందలు వేస్తూ గ్రామంలో కక్షలు కార్పన్యాలు పెరిగే విధంగా వ్యవహరిస్తూ శాంతియుత జీవనానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించడం విశేషం. మండల తాహసిల్దార్ ఇకనైనా చట్టప్రకారం వ్యవహరించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చర్యలు తీసుకోవాలని మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చదువులో ప్రతిభ చూపుతున్న నిశ్చాల్

- **అభినందిస్తున్న సహవిద్యార్థులు,తల్లి తండ్రులు,ప్రజాప్రతినిధులు**

**జనసముద్రం న్యూస్,గోపాలపట్నం,విశాఖపట్నం, మే 16,**
గోపాల పట్నం ప్రాంతానికి చెందిన పులిచర్ల నిశ్చల్ సి బి ఎస్ ఈ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 96శాతం ఉత్తీర్ణత సాధించి విద్యలో మంచి ప్రతిభను కనబరచడం చాలా సంతోషకరం గా ఉందని స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది మరియు. తోటి విద్యార్థులు నిశ్చల్ ను అభినందిస్తున్నారు,నిశ్చాల్ 10 వ తరగతి మంచి మార్కులు తో పాస్ అవ్వడం తమకు ఎంతో సంతోషం గా ఉందని నిశ్చాల్ తల్లి తండ్రులు ఫణి,యశోద చెబుతున్నారు,,గాజువాక శాసనసభ్యులు టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు గారు ఫోన్ చేసి తమ అబ్బాయి నిశ్చాల్ ను అభినందించడం చాల సంతోషం గా ఉందని నిశ్చాల్ తండ్రి ఫణి చెప్పారు,అలాగే తమ యొక్క సామాజిక వర్గంలో ఇప్పటి వరకు సి బి ఎస్ ఈ సిలబస్ లో ఎవరు 96శాతం మార్కులతో ఎవరు ఉత్తీర్ణత సాధించలేదని తమ అబ్బాయి సాధించడం చాలా సంతోషం గా ఉందని నిశ్చాల్ తల్లి తండ్రులు చెబుతున్నారు,,అలాగే తమ అబ్బాయి పాలిటెక్నిక్ ఎంట్రన్స్ లో మంచి ర్యాంక్ సాధించాడని చెప్పారు,, తన కు తల్లి తండ్రులు మరియు ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రోత్సాహం వలనే తాను ఇంత మంచి ఫలితాన్ని సాధించానాని భావోద్వేగంతో నిశ్చల్ చెబుతున్నాడు,, నిశ్చాల్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తోటి విద్యార్థులు,మరియు స్కూల్ సిబ్బంది చెప్పారు,



CENTRAL BOARD OF SECONDARY EDUCATION
Secondary School Examination (Class X) 2025

Roll No: 28105389
Candidate Name: PULICHERLA NISCHAL
Mother's Name: PULICHERLA YASODA
Father's Name: PULICHERLA PHANI KUMAR
Date of Birth: 21/10/2009
School's Name: SRI CHAITANYA VIDYA NIKETAN MADHURAWADA VSKP AP

| SUB CODE | SUB NAME | THEORY | IA / PRACTICAL | TOTAL | POSITIONAL GRADE |
|---|---|---|---|---|---|
| 184 | ENGLISH LNG & LIT | 078 | 020 | 098 | A1 |
| 007 | TELUGU | 073 | 020 | 093 | A2 |
| 041 | MATHEMATICS STANDARD | 071 | 020 | 091 | A1 |
| 086 | SCIENCE | 079 | 020 | 099 | A1 |
| 087 | SOCIAL SCIENCE | 074 | 019 | 093 | A1 |
| ADDITIONAL SUBJECT | | | | | |
| 402 | INFORMATION TECHNOLOGY | 045 | 050 | 095 | A1 |

Result : PASS

## మంత్రి ఇంటిదగ్గర ప్రజా దర్బార్ కు పోటెత్తిన ప్రజలు

- **జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన అర్జీదారులు**



**చిన్నమండెం, జన సముద్రం న్యూస్ మే 16:-**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....గతంలో ప్రజల సమస్యలు పరిష్కారం కాక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నిర్వహించిన ప్రజా దర్బార్ బాధితులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. మంత్రివర్యులు ఉదయం 6 గంటల నుంచి ప్రజల అర్జీలు స్వీకరిస్తూ సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నారు. ప్రజా దర్బార్ కు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నప్పటికీ ఏమాత్రం విసిగించుకోకుండా వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు వెళుతున్నారు. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలు మంత్రి స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

## రేణుక ఎల్లమ్మ గుడి లో చోరీ



**వీరబల్లి జనసముద్రం న్యూస్ మే 16**
వీరబల్లి మండలంలోని మట్లి పంచాయతీలో మట్లి పెద్దూరు కస్పాలో ఉన్న రేణుక ఎల్లమ్మ గుడిలో గురువారము రాత్రి సమయంలో చోరీ జరిగినట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం తెల్లవారి స్థానికులు కొందరు ఈ సంఘటనను గుర్తించి వెంటనే రూరల్ సిఐ వరప్రసాద్ కు, స్థానిక ఎస్సై మోహన్ నాయక్ కు తెలియజేశారు. వెంటనే పోలీసులు స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు, ఈ సంఘటన విషయంపై గుడి పూజారిని,స్థానికులను విచారించగా గుర్తు తెలియని వ్యక్తులు ఈ చోరీకి పాల్పడినట్లు చెప్పారు. గుడిలో ఉన్న ఉండిని పక్కన పొలాల్లోకి తీసుకెళ్లి పగలగొట్టి, అందులో ఉన్న నగదు నుండి తీసుకెళ్లి, కాళీ ఉండిపొలాల్లో వదిలి వెళ్ళిపోయారు. .స్థానిక సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మోహన్ నాయక్ తెలిపారు.

## రింగ్ రోడ్డు నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ



- **పాల్గొననున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**

**జనసముద్రంన్యూస్, మే 16, మాచర్ల**
మాచర్ల పట్టణం లో 18-5-2025 అనగా ఆదివారం సాయంత్రం 5:00 గం.లకు "ఆపరేషన్ సింధూర్" సక్సెస్ కావటంతో రింగ్ రోడ్డు నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించబడును. దీనికి ముఖ్య అతిథిగా మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారు. కావున టిడిపి, జనసేన , బిజెపి, మాచర్ల పట్టణ మున్సిపల్ టీడీపి ఛైర్మన్, కౌన్సిలర్స్, నాయకులు కార్యకర్తలు అలాగే ప్రతి భారత పౌరుడు కలసి పాల్గొనాలని మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు కోరారు.

## దళితులతో మాట్లాడటం నేరమా ? రామచంద్రారెడ్డి.




**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 16.**
బీహార్ లోని దర్భంగా జిల్లాలో లోక్ సభ లో ప్రతిపక్ష నేత మరియు కాంగ్రెస్ పార్టీ అధినాయకుడైన రాహుల్ గాంధీ అంబేద్కర్ కళ్యాణ్ హాస్టల్ విద్యార్థుల ఆహ్వానం మేరకు వారి సమస్యలు ఆలకించటానికి వెళ్లడాన్ని బీహార్ ప్రభుత్వం తప్పు పట్టడం, నేరంగా చెప్పడం చాలా దుర్మార్గ0 దీనికి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. బీహార్ దేశంలో అంతర్భాగమా లేక ప్రత్యేకమైన దేశమా అనే అనుమానం.ఈ ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా దళితుల సమస్యలు వినటం నేరంగా పరిగణించటం దుర్మార్గ0. ఇది రాజ్యాంగ విరుద్ధం. ఇది నిరంకుశత్వాన్ని ప్రకటిస్తుంది. ఇవే నిర్బంధాలు రాబోయే రోజుల్లో అమలు చేసుకుంటూ పోతే ప్రజలు తిరుగుబాటు చేయడం తప్పదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని ఈ రోజు మాచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు గాద పుల్లారెడ్డి, కొమ్ము కోటేశ్వరరావు, చిమట వెంకటేశ్వర్లు, దొడ్డా శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట రెవెన్యూ లో చిత్ర విచిత్రాలు.. దొంగే దొంగ అన్నట్లు ఉంది

-అధికారులు స్పందించి విచారణ జరిపి చర్యలు చేపట్టాలి
- రాచగుడిపల్లి గ్రామస్తుల ఫిర్యాదు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ,మే 17 :**
ఒంటిమిట్ట మండల రెవెన్యూ తాహసిల్దార్ కార్యాలయంలో చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి. ఇటీవల మండల పరిధిలోని రాచగుడిపల్లి పంచాయతీ పరిధిలోని రాచగుడిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ పరిధిలో ఉన్న సుమారు 15 సెంట్లు స్థలాన్ని ఇటీవల ఆ గ్రామానికి చెందిన కత్తి నరసింహ అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించి చుట్టూ స్తంభాలు నాటి కంచి వేయడం జరిగిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల రెవెన్యూ అధికారిని ఏ వి రమణమ్మకు ఫిర్యాదు చేయడం జరిగింది. అంతేకాకుండా ఆ గ్రామానికి చెందిన ప్రస్తుత ఎంపీటీసీ ఇన్చార్జి మండల పరిషత్ అధ్యక్షురాలు లక్ష్మీదేవి భర్త నల్లగుండు సుబ్బారెడ్డి గ్రామస్తుల తో కలిసి తహసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు పై ఆలస్యంగా స్పందించిన తహసిల్దార్ విఆర్ఓ, ఆర్ ఐ, ల ద్వారా విచారణ జరిపించి కత్తి నరసింహ ఎలాంటి పత్రాలు లేకుండా ఆక్రమణ చేసిన విషయం వాస్తవమేనేని ధ్రువీకరించుకోవడం జరిగింది. ఈ మేరకు కత్తి నరసింహ పై మండల మెజిస్ట్రేట్ హోదాలో తహసిల్దార్ రమణమ్మ ఒంటిమిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులుU 329,324( 4) BNS- 2023&3 of PDPP Act కింద కేసు నమోదు చేశారు. కాగా విచిత్రంగా పోలీసులు కేసు నమోదు చేసిన పిదప దొంగే దొంగ అన్నట్లు, ప్రభుత్వపాఠశాలస్థలాన్నిఆక్రమించినఆక్రమణదా రుడు కత్తి నరసింహ నలుగురు గ్రామస్తులతో కలిసి మండల రెవెన్యూ అధికారికి, తనపై ఫిర్యాదు చేసిన నల్లగొండ సుబ్బారెడ్డి 80 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు ఆరోపించారు. కాగా శుక్రవారం ఈ ఆక్రమణల పర్వం మరో కొత్త మలుపు తిరిగింది. రాజుగుడి పల్లి గ్రామానికి చెందిన సుమారు 20 మంది పైబడి గ్రామస్తులు పాఠశాల స్థలాన్ని ఆక్రమించిన కత్తి నరసింహపై అతని అనుచరులైన మరో నలుగురు ఆక్రమించిన భూముల ఫోటోలు మరియు వివరాలతో కూడిన ఫిర్యాదును ఆదరణతో సహా మండల తహసిల్దార్ రమణమ్మకు సమర్పించారు. తహసిల్దార్ కొందరు వైసీపీనాయకులమాటలుమేరకు ఆక్రమణదారులపై వెంటనేచర్యలుతీసుకోకపోవడంతోఆక్రమణధారైనా కత్తి నరసింహ ఇతరులపై అనవసర నిందలు వేస్తూ గ్రామంలో కక్షలు కార్పన్యాలు పెరిగే విధంగా వ్యవహరిస్తూ శాంతియుత జీవనానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించడం విశేషం. మండల తాహసిల్దార్ ఇకనైనా చట్టప్రకారం వ్యవహరించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చర్యలు తీసుకోవాలని మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రేపు విద్యుత్ అంతరాయం ప్రకటించిన విద్యుత్ అధికారులు

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే17)**
ప్రతి సంవత్సరం మాదిరిగానే వర్షాకాలం ముందు విద్యుత్ మరమ్మత్తులు చేపట్టెందుకు చర్యలు చెపడుతున్నారు.ఇందులో భగంగా రేపు తాండూరు మండలంలో విద్యుత్ అంతరాయం విధిస్తున్నట్లు తాండూరు డి ఈ భానుప్రసాద్ ఒక ప్రకటనలో తేలిపారు.తాండూర్ మండలం కరణ్ కోట్ 33 కే వీ ఫీడర్ మరమ్మతులు మరియు విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల తొలగింపు కు చార్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12-30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంధని తేలిపారు.విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తేలిపారు.

# ఎంఎంఆర్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు వెంటనే ఇవ్వాలని కలెక్టర్కు వినతిపత్రం



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా,మే17)**
భువనగిరి పురపాలక సంఘంలో పనిచేయుచున్న ఎన్ఎంఆర్ మరియు ఔట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు, నీటి సరఫరా కార్మికులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు ఇతర సిబ్బంది యొక్క మార్చి 2025 మాసమునకు సంబంధించిన వేతనాలు ఇప్పటివరకు కార్మికులకు చెల్లించకపోవడం వల్ల, కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు శ్రీ ఆబోతుల కిరణ్ కుమార్ జిల్లా కలెక్టర్ గారికి ఇట్టి విషయం తెలియజేసి వేతనాలు త్వరగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరగా, శ్రీయుత జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి సోమవారం లోపు వారి జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఇటి కార్యక్రమంలో కార్మికులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం -జూన్ 12 నుంచి అమలు దిశగా కూటమి ప్రభుత్వం సన్నాహాలు




**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 17:**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత,రాష్ట్రంలోనితల్లులుతమ పిల్లల చదువులకు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.
గత వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద రూ.13,000 చెల్లించకపోవడం, కూటమి ప్రభుత్వం ప్రకటించిన 'తల్లికి వందనం' పథకం గత ఏడాది అమలు కాకపోవడంతో తల్లుల్లో నిరాశ నెలకొంది. అయితే, తాజా అప్‌డేట్ ప్రకారం, ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచి 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ పథకం జూన్ 12, 2025 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం.

**రాష్ట్రవ్యాప్త గణాంకాలు**
వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పథకం కింద 42 లక్షల మంది తల్లులకు ఏటా రూ.13,000 చొప్పున, మొత్తం రూ.6,000 కోట్లకు పైగా జమ చేసింది. ఈ పథకం 2019-2023 మధ్య నాలుగు విడతల్లో అమలైంది. అయితే, 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నిధులు చెల్లించకపోవడంతో లబ్ధిదారుల్లో అసంతృప్తి నెలకొంది.కూటమి ప్రభుత్వం ప్రకటించిన 'తల్లికి వందనం' పథకం కింద, ప్రతి విద్యార్థికి ఏటా రూ.15,000 చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా, అందరికీ ఈ సొమ్ము అందుతుందని మేనిఫెస్టోలో స్పష్టంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 50 నుంచి 55 లక్షల మంది విద్యార్థులు ఈపథకానికిఅర్హులుగా అంచనా వేయబడుతోంది. దీనికి రూ.15,000 కోట్ల నుంచి రూ.20,000 కోట్ల వరకు బడ్జెట్ అవసరం. అయితే, 2024-25 బడ్జెట్‌లో ఈ పథకం కోసం కేవలం రూ.9,407 కోట్లు మాత్రమే కేటాయించారు, ఇది హామీని నెరవేర్చడానికి సరిపోదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

**పల్నాడు జిల్లా గణాంకాలు**
పల్నాడు జిల్లాలో సుమారు 1.5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. అమ్మఒడి పథకం కింద జిల్లాలో 1.2 లక్షల మంది తల్లులు లబ్ధి పొందారు, దాదాపు రూ.156 కోట్లు ఈ పథకం ద్వారా జమ అయ్యాయి. అయితే, 2023-24లో ఈ నిధులు అందకపోవడంతో జిల్లా తల్లుల్లో నిరాశ వ్యక్తమైంది. 'తల్లికి వందనం' పథకం కింద, పల్నాడులోని అర్హులైన విద్యార్థుల సంఖ్య ఆధారంగా సుమారు రూ.225 కోట్ల నుంచి రూ.300కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని అంచనా. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 60శాతం మంది, ప్రైవేట్ పాఠశాలల్లో 40శాతం మంది విద్యార్థులు చదువుతున్నారు.

**పథకం అమలులో సవాళ్లు**
తల్లికి వందనం' పథకం సూపర్ సిక్స్ గ్యారెంటీల్లో కీలకమైనది. దీన్ని అమలు చేయకపోతే, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని ప్రభుత్వం గుర్తించింది. అయితే, బడ్జెట్ కేటాయింపు తక్కువగా ఉండటం సవాలుగా మారింది. ఒకవేళ ఒక కుటుంబంలో ఒకే విద్యార్థికి ఈ సొమ్ము పరిమితం చేస్తే, ఎన్నికల హామీ ఉల్లంఘన అవుతుందనితల్లులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహుసంతానోత్పత్తిని ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో, బడ్జెట్ కేటాయింపు తక్కువగా ఉండటంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పల్నాడుజిల్లాలోనినరసరావుపేట, గురజాల వంటి ప్రాంతాల్లో తల్లులు ఈ పథకం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు ఈ ఆర్థిక సహాయంపై ఆధారపడి ఉన్నాయి. "అమ్మఒడి డబ్బులు ఆగిపోయాయి. ఇప్పుడైనా తల్లికి వందనం ద్వారా సాయం అందితే, పిల్లల చదువులకు ఉపయోగపడుతుంది," అని నరసరావుపేటకు చెందిన ఒక తల్లి ఆవేదన వ్యక్తం చేసింది.

**అమలు వివరాలు**
ప్రభుత్వం జూన్ 12, 2025న స్కూళ్లు తిరిగి ప్రారంభమయ్యే రోజున ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించే అవకాశం ఉంది. ఈ తేదీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు కూడా కావడం విశేషం. అదే రోజు రైతుల కోసం 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని కూడా ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులు అర్హులు. 75శాతం హాజరు తప్పనిసరి, ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ఆదాయపు పన్ను చెల్లించేవారు ఈ పథకానికి అనర్హులు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ సొమ్ము వర్తిస్తుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.'తల్లికి వందనం' పథకం రాష్ట్రంలోని తల్లులకు, ముఖ్యంగా పల్నాడు జిల్లా వంటి గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలకు ఆర్థిక ఊతం ఇవ్వనుంది. అయితే, బడ్జెట్ పరిమితులు, అమలు విధానాలపై స్పష్టత లేకపోవడం సవాళు గా ఉన్నాయి. జూన్ 12లోపు ప్రభుత్వం గైడ్‌లైన్స్ విడుదల చేసి, అర్హుల జాబితాను ఖరారు చేయాల్సి ఉంది. ఈ పథకం హామీ మేరకు అమలైతే, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది తల్లులకు ఆనందం కలగనుంది. పల్నాడు జిల్లా తల్లులు కూడా ఈ ఆర్థికసహాయంకోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.


# ఉమ్మడి నల్గొండ జిల్లా ఫ్రీ క్రికెట్ సమ్మర్ క్యాంప్ టోర్నమెంట్





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా,మే17) :**
భువనగిరి గవర్నమెంట్ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించబడుతున్న ఫ్రీ క్రికెట్ సమ్మర్ క్యాంప్ నందు ఉమ్మడి నల్గొండ జిల్లా సెక్రటరీ ఆమీన్ బాబా ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సమ్మర్ క్రికెట్ క్యాంపులో పాల్గొంటున్నటువంటి 150 మంది క్రీడాకారులకు క్రికెట్ క్రీడ పైన అవగాహన కల్పించడం జరిగింది మరియు ఈ క్యాంపులో బాగా రాణించినటువంటి క్రీడాకారులను ఎంపిక చేసుకుని జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అవకాశం కల్పిస్తానని తెలియజేశారు అదేవిధంగా ఈ క్యాంపు క్రికెట్ ఆట సామాగ్రిని భువనగిరి క్రికెట్ కోచ్ లకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, కౌన్సిలర్ గంగాభవాని, డిస్టిక్ ఇంచార్జ్ రావుల సతీష్, ఆబోతుల కేతన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.


# మే 19న అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహావిష్కరణ అమరవీరుల కుటుంబాల ఆత్మీయత సభ జయప్రదం చేయండి పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ,మే17):**
మహా మనిషిదక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమం నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య గారి విగ్రహావిష్కరణ కార్యక్రమం మే 19న భువనగిరి సిపిఎం జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం జరుగుతున్నది విగ్రహావిష్కరణకు కామ్రేడ్ పొలిటి బ్యూరో సభ్యులు బివి రాఘవులు కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య గారు మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతా రాములుగారు విగ్ర ఆవిష్కరణ పాల్గొంటారు ఈ సందర్భంగా పురస్కరించుకొని విప్లవ ఉద్యమంలో అసువులు బాసిన త్యాగధనుల స్మరించుకుందాం వారి ఆశయాలను ఎర్రజెండా నీడలో మహాప్రస్థానం కొనసాగిద్దాం.
ఈ నేపథ్యంలోనే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల కుటుంబాల ఉద్యమంలో కాంగ్రెస్ మతోన్మాద శత్రువు ముక్కల చేతిలో హత్యకు గురైన వీర యోధులు కుటుంబాలు సామాలిక విప్ల మార్గంలో వాళ్ల ఆశయాలలో కోసం మనం నడుద్దాం సిపిఎం పార్టీని వాళ్ళ ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని ప్రతిజ్ఞ చేద్దాం ఈ కార్యక్రమంలో 11వ వార్డు శాఖ కార్యదర్శి బండి రవి పట్టణ నాయకులు పర్వత్ బాలకృష్ణ చిలుకూరి రామచంద్రారెడ్డి తల్లిగారు సుశీల పాల్గొనడం జరిగింది.

# రేపటినుండి రాజగోపుర ప్రతిష్ట మహోత్సవాలు





**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మే17,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, అంకాల గూడెం లో నిర్మాణం దాల్చుకున్న రాజగోపురం, కొయ్యలగూడెం అంకాల గూడెం శ్రీ ఉమా సమేత బోగలింగేశ్వర స్వామి ఆలయం ఎదుట నూతనంగా నిర్మించిన రాజగోపుర శిఖర ప్రతిష్ట మహొత్సవాలు రేపటి నుండి ప్రారంభం కానున్నాయి. మూడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలలో ప్రారంభం రోజున విఘ్నేశ్వర పూజ, అంకురారోహణ, ధ్వజారోహణ, శ్రీ లక్ష్మీ గణపతి రుద్ర చండీ, ప్రాయశ్చిత్త హోమాలు నిర్వహించనున్నారు,
పద్దెనిమిదవ తేదీ క్షీరాధివాసం, తేదీ జలాధివాసం ,భద్రకాళీపీఠార్చన కార్యక్రమాలు ఉంటాయన్నారు. పంతొమ్మిదవ తేదీఉదయం తొమ్మిది గంటలకు శిఖర ప్రతిష్టాపనోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమాలు బ్రహ్మశ్రీ మామిళ్ళపల్లి ఆనంద్ శివాచార్యుల పర్యవేక్షణలో నిర్వహించనున్నారు.

# తాత్కాలిక బస్టాండ్ పునరుద్ధరణ





**జనసముద్రం న్యూస్ భీమారం మే 17:**
భీమారం మండల కేంద్రంలో ని ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్, గ్రీన్ మ్యాట్ కూలిపోయి, సిమెంట్ బెంచీలు పగిలిపోయి ఉన్నాయి, భీమారం గ్రామస్తులు సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించిన భీమారం గ్రామపంచాయతీకార్యదర్శి టీ, కృష్ణమూర్తి గ్రామపంచాయతీ సిబ్బందితోబస్టాండ్‌పునరుద్ధరణచేసిప్రజలకుఅందుబాటులోకి తీసుకువచ్చారు, ప్రజలు, మహిళలు సంతోషం వ్యక్తం చేశారు

# నూతన వధూవరులని ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి




**జనసముద్రంన్యూస్ ప్రతినిధి తాండూరు (మే17)**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట లో కింగ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన యాలాల్ మండల్ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ కుమారుడు శ్రవణ్ కుమార్- సారిక వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించి శుభకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి విరితో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,పాండురంగారెడ్డి చందు ముదిరాజ్,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ బాబు మాదిగ సంతాప సభకు తరలిరండీ



**జనసముద్రం న్యూస్:బిక్కవోలు,మే:17:**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం లో ఎస్సీ పేట లో
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు పర్యటన చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తొలి తరం ఎమ్మార్పీఎస్ నాయకులు కొండేపూడి శ్యామ్ బాబు మాదిగ ఇటివలే మరణించారు. వారి యొక్క సంతాప సభను మే 19 వ తేదీన కాకినాడలో సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం కీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ శ్యామ్ బాబు మాదిగలకు నివాళులుఅర్పించడానికీ కాకినాడ విచ్చేస్తున్నారు. కావున శ్యామ్ బాబు మాదిగ అభిమానులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై ఘన నివాళులు అర్పించాలని . శ్యామ్ బాబు మాదిగ ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందరికీ అందే సమయానికి లేకపోవడం చాలా బాధాకరం అని ఎస్సీ వర్గీకరణ ఉద్యమం లో గత 30 సంవత్సరాలు గా అలుపు లేకుండా పోరాటం చేసిన ఘనత ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో శ్యామ్ బాబు మాదిగ కీ దక్కుతుంది అని. మాదిగ జాతి జిల్లాలో పెద్ద దిక్కున కోల్పోయింది.
బలభద్రపురం గ్రామంనికీ. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మంద కృష్ణ మాదిగ అన్న నీ శ్యామ్ బాబు మాదిగ జిల్లా అధ్యక్షుడు గా వారి ఆధ్వర్యంలో బలభద్రపురం గ్రామం తీసుకుని రావడం జరిగినది. బలభద్రపురం గ్రామం కీ ఎమ్మార్పీఎస్ కు ఎనలేని బంధం ఉన్నది ఈ సందర్భంగా శ్యామ్ బాబు మాదిగ ను ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు స్మరించుకున్నారు.
మే19వ తేదీన జరిగే శ్యామ్ బాబు మాదిగ సంతాప సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కొండేపూడి ఉదయ్ కుమార్, జుత్తుక వీరబాబు, రాజాజీ కోరారు.

# నూతన వధూవరులని ఆశీర్వదించిన చీఫ్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే17)**
యాలాల మాజీ జడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ కుమారుడు శ్రవణ్ కుమార్- సారిక ల వివాహ వేడుక సదాశివపేట మద్దికుంట ఎక్స్ రోడ్ లోని కింగ్స్ గార్డెన్ లో జరిగింది. వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ చీఫ్ వీపీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి విరితో పాటు టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ని కలిసిన పామిడి మండల కన్వీనర్ ముసలి రెడ్డి

జనసముద్రం న్యూస్ మే 17( పామిడి)

గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం పామిడి టీడీపీ మండల కన్వీనర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మూడు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం రోజున గుత్తి మాసినేని స్కూల్ దగ్గర నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.




## హజ్ యాత్రకు బయలుదేరిన ముస్లిం సోదరులను ఘనంగా సన్మానించిన ఎ ఎస్ జిఎంకె చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ట్రస్ట్ చైర్మన్ ముజీబ్ ఖాన్





జనసముద్రం ప్రతినిధి తాండూరు మే17:

తాండూర్ పట్టణం ఇందిరానగర్ 5 వ వార్డ్ నుండీ హాజ్ యాత్రకు బయలుదేరిన ముస్లిం సోదరులు షేక్ పాషా, అత్తర్ హుస్సేన్,నూర్ ఖురేషి, హుస్సేన్ భాయ్ వీరి నలుగురిని ఎఎస్ జిఎంకె చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఘనంగా పులమాలలతో సన్మానించారు. అనంతరం క్షేమంగా వెళ్లి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఇందిరానగర్ కాలని వాసులు తధితరులు పాల్గొన్నారు.

## గోమాత రక్షణకు వినతిపత్రం-హుజురాబాద్‌లో అధికారులను ఆశ్రయించిన గోరక్షకులు..

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 17

దేశీ గో వంశరక్షణ సంవర్ధన సమితి తెలంగాణ గోరక్ష విభాగం తరపున, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలంలో గోవధ నిరోధానికి సంబంధించిఅధికారులకువినతిపత్రంసమర్పించబడింది . ఈ సందర్భంగా మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో)సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి ఐ)లకు వినతిపత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గోరక్ష రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ, మండలంలో గోవులను వధించే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి,అని డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా నిషేధించబడిన గోవధశాలను తక్షణమే మూసివేయాలని, ఆక్రమిత గోచర భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు.

బక్రీదు సందర్భంలో గోమాత రక్షణకు సమాచారాన్ని అందించే గోరక్షకులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పత్రాలు జారీ చేయాలని సూచించారు.

రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ,గోమాతను వేదకాలం నుంచే ఆరాధనగా భావిస్తూనే వచ్చాము.

గోవు వ్యవసాయం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా నిలుస్తోంది. అయినప్పటికీ, విచ్చలవిడిగా గోవులను వధించడం దురదృష్టకరం.




వేలాది టన్నుల గోమాంసం విదేశాలకు ఎగుమతి అవుతోంది,అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

1977లో అమలులోకి వచ్చిన గోవధ నిషేధ చట్టం తెలంగాణలోనూ అమలులో ఉందని గుర్తు చేస్తూ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 48 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి గోరక్ష బాధ్యతగా ఉందన్నారు. కానీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం సుధాకర్ రావు, మండల అధ్యక్షుడు కంకణాల రమేష్ రెడ్డి, టౌన్ సెక్రటరీ కనకం శ్రీనివాస్, కార్యకర్తలు మధుకర్ రెడ్డి, ప్రవీణ్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప ట్రాక్టర్ స్వాధీనం

జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల
రిపోర్టర్ ఈ.మనోహర్, మే16,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల, కన్నాపురం గ్రామంలో కన్నాపురం అటవీశాఖ కార్యాలయంలో అధికారులు సీజ్ చేసిన కలప ట్రాక్టర్ కొయ్యలగూడెం అక్రమంగా కలపను రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు కన్నాపురం అటవీశాఖ అధికారి రేంజర్ శివరామకృష్ణ శుక్రవారం పేర్కొన్నారు.

ఎర్రంపేట, ఆరిపాటి గ్రామాల మధ్య బందారు జాతికి చెందిన భారీ వృక్షాలను ట్రాక్టర్లో తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నామన్నారు. కలప రవాణా ఎగుమతి



చేసిన ప్రదేశం దిగుమతి ప్రదేశం లపై పూర్తిస్థాయి విచారణ చేపట్టినట్లు, అదేవిధంగా కలప విలువను లెక్కించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్లె.ఈశ్వరరావు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపిన పల్నాడు వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు.



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 17.

ది.16-5-2025 శుక్రవారం కారంపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్లె.ఈశ్వరరావు (వడ్డెర ) కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

ఈ కార్యక్రమానికి రాయపాటి అరుణ మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమ్మర. దుర్గారావు , పల్నాడు వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు తిరుమల కొండ నరసింహరావు చల్లా.పెద్దిరాజు, చల్లా.వెంకటేశ్వరరావు పాల్గొనడం జరిగింది.

## పెద్దమ్మ గుడి ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న చెన్నకేశవరెడ్డి, నాగూర్ ఈశ్వర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ మే 17 ( పామిడి)

పామిడి పట్టణం 3,వార్డ్ లో కొత్తగా నిర్మించిన గంగమ్మ గుడి ఓపెనింగ్ లో పాల్గొన్న అనంతరం జిల్లా వైఎస్ఆర్సిపి ఆర్గనైజేషన్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి పెద్దమ్మ గుడి ప్రారంభోత్సవం లో పాల్గొనడం జరిగింది వైఎస్ఆర్సిపి పామిడి పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, పట్టణ ప్రధాన కార్యదర్శి, విభూది కాసిం , నరసింహ ,మీసాలు రామచంద్ర, 3, వార్డ్ ఓబులేష్, రాజశేఖర్, అంజి, మహేష్, నవీన్ ,గుడి అర్చకులు, తదితరులు హాజరయ్యారు.



## మే 20 దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి సిఐటియు


## కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్ లను వెంటనే రద్దు చేయాలి సిఐటియు .

జనసముద్రం న్యూస్ ప్రతినిధి బషీరాబాద్ మే17:

సిఐటియు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మే 20 ఉన్న సమ్మె దేశంలో ఉన్న పరిస్థితుల వలన జూలై 9 కి వాయిదా వేయడం జరిగింది మే 20 న జిల్లా కేంద్రాలలో మండల కేంద్రాలలోడివిజన్‌కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు బషీరాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కార్మికులతో సమావేశం ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి ప్రభుత్వం భారతదేశంలో ఉద్యోగ కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న దాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు

ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కనీస వేతనాలు చట్టం,ఉద్యోగ భద్రత చట్టం 8 గంటల పని విధానం,సంఘం పెట్టుకునే హక్కు ,సంఘటితంగా పోరాడే హక్కు సమ్మె హక్కు తదితర హక్కులతో కూడుకున్న అనేక చట్టాలన్నీ లేబర్ కోళ్లతో ఆవిరి అయిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు

బడాపెట్టుబడుదారులకు, యజమనులకుఅనుకూ




లంగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్ లు వెనక్కి తీసుకునేదాకా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్య మిం చా లని పిలుపునిచ్చారు. సంపన్న వర్గాల ఆస్తులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు.

ఈ విషయం పోర్బ్స్,హురున్ సంస్థల ప్రకటించిన ప్రపంచ ధనవంతుల జాబితాను చూస్తే అర్థమవుతుందని తెలిపారు.

దేశ సంపదనంతా బడా బాబులకు బడా పారిశ్రామికవేత్తలకు అప్పచెప్పేందుకు కేంద్రంలోని నరేంద్రమోడీప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు.

నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని,ప్రజల ఆదాయాలు పెరగడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఆకలితో అలమటించే జనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

11 జాతీయ కార్మిక సంఘాలు మే 20న జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని , ప్రైవేటీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయని వారు తెలిపారు.

బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మత, విభజన రాజకీయాలు ఊపందుకున్నాయని దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని విమర్శించారు.

దేశ ఐక్యత కోసం, సమగ్రత కోసం కార్మిక వర్గం కులం మతం ప్రాంతాలను పక్కకు పెట్టి ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చార కాంట్రాక్టర్ ఓట్ సోర్సింగ్ ఉద్యోగులను గ్రామపంచాయతీ కార్మికుల పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు మండల అధ్యక్షులు శామప్ప,చందు లక్ష్మి,భీమమ్మ తధీతరులు పాల్గొన్నారు.

## సమ్మె తేది మాత్రమే వాయిదా కార్మికుల పోరాటం ఆగదు టీ ఎన్ టీ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి

జనసముద్రం న్యూస్ మే 17
హుజూర్నగర్ నియోజకవర్గం
ఆర్సి అలవాల రవి హుజూర్ నగర్

సమ్మె తేదీ మాత్రమే వాయిదా, కార్మికుల పోరాటం కాదు: టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.

బిజెపి10సంవత్సరాలపాలన కాలంలో(16,35,000) 16 లక్షల 35 వేల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు సంస్థలకు పన్ను మాఫీ రూపంలో లబ్ధి చేకూర్చారని, ప్రభుత్వ విద్య వైద్యం గ్రామీణ ఉపాధి హామీ ఐసిడిఎస్ పథకాల వార్షిక బడ్జెట్లలో కోతలు పెట్టడం జరిగిందని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి విమర్శించినారు.

హుజూర్నగర్ లో రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావుకి వర్తక సంఘం అసోసియేషన్ అధ్యక్షులు అయ్యప్ప కి సమ్మె నోటీస్ లను ఇచ్చిన అనంతరం కార్మికులతో రోషపతి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అవి ఇవ్వకుండా మరిచిపోయి ప్రజల ఆస్తిగా ఉన్న రైల్వే రోడ్డు ఎయిర్లైన్స్ రోడ్డు మార్గం బిఎస్ఎన్ఎల్ తదితర మౌలిక రంగాలు ప్రవేట్ పరం చేస్తూ



నేషనల్ ఎస్సెట్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో లక్షల ఎకరాల భూములను కార్పొరేట్ కంపెనీలకు కారుచౌకగా కట్టబెడుతున్నారు, మైన్స్ డెవలప్మెంట్ అండ్ ఆపరేటింగ్ పేరుతో ప్రైవేట్ కార్పొరేట్లకు భాగస్వామ్ కల్పిత దేశ భద్రత కూడా ప్రమాదం తీస్తున్నారని ఇన్సూరెన్స్ రంగాల్లో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడును అనుమతించారు పోస్టల్ శాఖ కార్పొరేట్ లాజిస్టిక్ సంస్థగా మార్చేశారు పర్యావరణ పేరున విద్యుత్ బస్సులు తెచ్చి కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగ ఆర్టీసీ బస్సులను బలహీనం చేస్తున్నారని విమర్శించినారు

అందుకే జాతీయ కార్మిక సంఘాలన్నీ మే 20 సమ్మె చేయాలని నిర్ణయించగా భారత్ పాకిస్తాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో వాయిదా వేయడం జరిగిందని, జులై 9న సమ్మె ఉంటుందని రైస్ మిల్ డ్రైవర్లు హమాలీలు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టిఎన్టిసి నాయకులు రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు గుండె పోయిన ఎంకన్న యాదవ్ దిన కూలీల యూనియన్ అధ్యక్షులు కార్యదర్శి స్వరూప సుకన్య కోటమ్మ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగం అధ్యక్షుడిగా జక్కుల నవీన్

జనసముద్రం న్యూస్ మే 17

హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి అలవాల రవి హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ న్యాయ విభాగం అధ్యక్షుడిగా జక్కుల నవీన్ గారిని నియమించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి .

హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది. పార్టీకి విశేష సేవలందిస్తున్న యువ న్యాయవాది జక్కుల నవీన్ గారికి ప్రతిష్ఠాత్మక పదవి లభించింది. పార్టీ సీనియర్ నాయకులు, ప్రజానాయకులు, మాజీ ఎంపీ, ప్రస్తుత రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ శ్రీ నల్లమాద ఉత్తమ కుమార్ రెడ్డి గారు ఆయన సేవలను గుర్తించి, హుజూర్ నగర్ నియోజకవర్గన్యాయవిభాగంఅధ్యక్షుడిగానియమించారు. ఈ సందర్భంగా శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, "జక్కుల నవీన్ గారు నిబద్ధత, అంకితభావం కలిగిన యువ నాయకుడు. పార్టీ కోసం ఆయన చేస్తున్న కృషి అమోఘం. న్యాయ





విభాగం అధ్యక్షుడిగా ఆయన నియామకం పార్టీకి ఎంతో బలాన్ని చేకూరుస్తుంది. ఆయన నాయకత్వంలో న్యాయ విభాగం మరింత చురుకుగాపనిచేసి,ప్రజలకున్యాయం చేకూరుస్తుందని ఆశిస్తున్నాను" అని అన్నారు.

**జక్కుల నవీన్ మాట్లాడుతూ,**

ఉత్తమ్ కుమార్ రెడ్డి నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. పార్టీ అభివృద్ధికి, ప్రజలకు న్యాయం చేకూర్చడానికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో, పార్టీ నాయకుల సహకారంతో న్యాయ విభాగం బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తాను" అని అన్నారు. జక్కుల నవీన్ నియామకం పార్టీ శ్రేణుల్లో నూతన నోత్సాహాన్ని నింపింది.

యువతకు, పార్టీ కార్యకర్తలకు ఆయన ఆదర్శంగా నిలుస్తారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ నియామకం రాబోయే రోజుల్లో హుజూర్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేశాయి.

## ఇస్లాం మతంలో పేదలకు దానధర్మాలు చేయడం అత్యంత పవిత్రమైన కార్యం జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మద్రాస నిర్వాహకులు క్వారీ అబ్దుల్ సుభాన్

ఒంటిమిట్ట,జనసముద్రం న్యూస్ ,మే 17:

వృద్ధులకు,పేదలకు,అభాగ్యులకు,ఆపదలోఉన్నవారికి ,దానధర్మాలు చేయడం వారిని ఆదుకోవడం ఇస్లాం మతంలో ఎంతో పవిత్రమైన కార్యక్రమంగా భావించబడుతుంది. అని ఒంటిమిట్ట సమీపంలోని మలకాటుపల్లి వద్ద ఉన్న జామియా నూరుల్లా ఇస్లామిక్ రాష్ట్ర మదరస నిర్వాహకులు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు క్వారీ అబ్దుల్ సుభాన్ అన్నారు శుక్రవారం నాడు మద్రాసాలో పేదలకు ప్రతినెల రెండవ శనివారం అందజేసే పెన్షన్ను ఈనెల శుక్రవారం నాడు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు పేదలకు దానం చేయడం వల్ల ఇది అల్లాహ్ దయనుపొందేందుకు,పాపాలను క్షమించించేందుకు, సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు ముఖ్యమైన మార్గంగా పరిగణించబడుతుంది. అని అన్నారు పేదలకు దానధర్మాలు చేయడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ఇస్లాం మతం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి మసీదులో పనిచేసే ఇమామ్లకు, మోజోన్లకు, ప్రతినెల







1000,500, రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు మద్రాసాలో దానధర్మాలు చేసేందుకు ఆ భగవంతుని దయవల్ల దాతలు సహకరిస్తున్నారని అన్నారు

హదీస్ ప్రకారం దానధర్మాల ప్రాముఖ్యత ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒక హదీస్‌లో పేర్కొన్నట్లు, ప్రతి ఉదయం ఇద్దరు దైవదూతలు అవతరించి, ఒకరు "ఓ అల్లాహ్! ఖర్చు పెట్టినవారికి మరింత ప్రసాదించు" అని, మరొకరు "ఓ అల్లాహ్! కట్టుబడి ఉంచుకునే వారికి వినాశం ప్రసాదించు" అని ప్రార్థిస్తారని తెలిపారు . ఇది దానధర్మాల ప్రాముఖ్యతను సూచిస్తుంది.

సమాజంలో దానధర్మాల ప్రాముఖ్యత పేద ముస్లిం పిల్లలకు సాయపడడం పేదలకు దానధర్మాలు చేయడం ద్వారా అల్లాహ్ దయను పొందవచ్చు అని అన్నారు. ఇది వ్యక్తిగతంగా మరియు సమాజపరంగా శ్రేయస్సును తీసుకురావడంలో సహాయపడుతుంది తెలిపారు ఈ కార్యక్రమంలో వృద్ధులు, అనాధలు, మసీదులోపనిచేసేఇమాములు,మౌజల్లు,పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ ఎన్.ఆర్.ఐ, అన్నసంతర్పణ




**రైల్వే కోడూరు నియోజకవర్గం**
**జనసముద్రం, న్యూస్ మే17:**


అంతర్జాతీయ సేవా ట్రస్ట్ రిజిస్టర్ నెంబర్ 165 జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఎన్.ఆర్.ఐ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం మానవత్వం మనందరిదీ మానవసేవే మాధవసేవ అను నినాదం పైన ఆశ్రమం లో వృద్ధ మహిళలకు వృద్ధపురుషులకు దివ్యాంగులకు , దివ్యాంగ మహిళలకు దివ్యాంగ పురుషులకు,బాల బాలికలకు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దాదాపు మూడు సంవత్సరాలుగా నెలలో మూడు రోజులు ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేస్తూ గొప్ప మానవత్వం చాటుకుంటున్నారు. అందులో భాగంగా డొక్కా సీతమ్మ స్ఫూర్తితో అన్న సమర్పణం సందర్భంగా 16-05-2025 మూడు పూటలా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం ప్రత్యేకమైన భోజనం , సాయంత్రం అందరికీ అనుకూలమైన ఆల్పాహార అన్న సంతర్పణ కొనసాగింది ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం జరిపించారు. జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు ప్రత్యేకమైన భోజనాలను ఏర్పాటు చేసి అందరికీ వడ్డించారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణఆలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య , ఫుడ్ ఆర్గనైజింగ్ కమిటీ భోజనాల (ఫుడ్) ఏజెన్సీ సిద్ధమ్మ, చైర్మన్, స్వామి ఆధ్వర్యంలో జరిపించారు ఆ దారిన వెళ్లే బాటసారులు సైతం ఆకలి తీర్చుకున్నారు అందరి ఆకలి తీర్చుట కు గొప్ప అవకాశం కల్పించారు కులం, మతం, డబ్బు, ప్రాంతం, వర్గం, రాజకీయం, సంబంధం లేని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ఇందులో ఏ ప్రాంతం వారైనా, ఏ వర్గం వారైనా, ఏ మతం వారైనా, ఏ కులం వారైనా, ఏ రాజకీయ పార్టీ వారైనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశం కల్పిస్తున్నారని ఈ ప్రాంతంను, అప్పారావు సర్కిల్ ,కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం అని పిలవబడతారని ఇక్కడ కులం, మతం, వర్గం, ప్రాంతం, రాజకీయం, డబ్బు, ప్రస్తావనలేని అన్ని కులాల వారు, అన్ని మతాలవారు, అన్ని వర్గాల వారు వసతి పొందే గొప్ప అవకాశాన్ని అంతర్జాతీయ సేవా ట్రస్ట్ జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ స్వామి స్థాపించారని మేనేజర్ రఘురామయ్య తెలిపారు.

**ముఖ్య గమనిక**

ఏ ప్రాంతం వారైనా అన్నదానం జరిపించవలసిన వారు పుట్టిన రోజులకు పెళ్లిరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా లేదా సేవాభావముతో అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులకు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని జీవనజ్యోతి ఆనందనిలయ బృందం ప్రత్యేకంగా తెలిపారు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్, 9703105755,7386101853,9030068619, 9440883354,8501005384,7893603901, 8096480915,8688069374,

# మాచర్లలో తిరంగా యాత్ర..!
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**(మాచర్ల:) జనసముద్రం న్యూస్, మే, 17:**

ఆపరేషన్ సిందూర్ పేరుతో మన దేశ సైన్య శౌర్యపరాక్రమాలను ఘనంగా చాటేందుకు భారత శౌర్య తిరంగా యాత్రను మాచర్ల పట్టణంలోని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు యాత్ర సాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శౌర్యపరాక్రమాలు చాటిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలపడంతో పాటు వీర జవాన్లలకు శ్రద్ధాంజలి ఘటించేందుకే తిరంగా యాత్రకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారని ఆయన పేర్కొన్నారు.
కావున ఈ యాత్రలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలన్నీ పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# తీగలేరు కాలువను చిన్న కండ్లేరువరకు పొడిగించాలి.



పోస్ట్ కార్డు ఉద్యమంలో పాల్గొన్న రైతులు.

**జనసముద్రం న్యూస్ ,మే17. పుల్లలచెరువు .**

వెలుగొండ ప్రాజెక్ట్ పరిధిలోని తీగలేరు 5 కాలువ ను పుల్లల చేరువు సమీపం లోని చిన్నకండ్లేరు రిజర్వాయర్ వరకు పొడిగించాల ని సిపిఐ నియోజకవర్గ సీనియర్ నాయకులుటిసిహెచ్చెన్నయ్యడిమాండ్ చేశారుమండలం లోని మల్లపాలెం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పోస్ట్ కార్డు ఉద్యమం,సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిసిహెచ్ చెన్నయ్య మాట్లాడుతూ, తీగలేరు 5 కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన అన్నారు తీగలేరు కాలువ వల్లే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు..
తీగలేరుకాలువ తోనే తాగు,సాగు నీటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. తీగలేరు సాధన కోసమే ఈ పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టామన్నారు,కాలువ వల్ల 11,500 ఎకరాలకు సాగునీరు,45 గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు. తీగలేరు కాలువ కోసం పార్టీల కతీతంగా కదలి వచ్చి ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం లో రైతుసంఘం నాయకులు బాణాల రామయ్య,వెంకట నారాయణ,గుంటూరు. శ్రీనివాసరావు,చింతల చెరువు రాములు, కోటిరెడ్డి, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు.
## మా పార్టీ మా ఇష్టం మాకు నచ్చిన వారికే ఇందిరమ్మ ఇల్లు.





**జనసముద్రం న్యూస్ మే 17**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లో ఈరోజు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మండలంలోని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు వారి అనుచరులకు మాత్రమే ఇండ్లు ఎంపిక చేయడం చాలా సిగ్గు కరమైన విషయమని మాట్లాడారు
కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని వారి అనుచరులకు మాత్రమే ఇవ్వడం అనేది కరెక్ట్ కాదని అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు
ఈ కార్యక్రమాన్ని గద్దం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం నుండి బైక్ ర్యాలీతో ఎమ్మార్వో ఆఫీస్ వరకు నిరసనగా వెళ్లి ఎమ్మార్వో కు ఎంపీడీవో కు వినతి పత్రం అందజేయడం జరిగింది .
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌని ఐలయ్య మాట్లాడుతూ బయ్యారం మండలంలో ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని ఆయన మాట్లాడారు
బయ్యారం మండలంలోని పేద ప్రజలుకు ఇల్లు ఇవ్వకుండా అనర్హులైన వారిని ఎంపిక చేయడం ఎంతవరకు కరెక్ట్ కాదని అయినా బయ్యారం మండలంలో నిరుపేదలైన వారు ఎవరు అనే విషయం లోకల్ ఎమ్మెల్యే కే ఎలా తెలుస్తుంది ఇక్కడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పటం వలనే వారిని ఎంపిక చేయడం జరిగిందని దీనిని వెంటనే ఆపివేసి రీ సర్వే చేయించి అర్హులైన వారిని అధికారుల సమక్షంలో ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.
సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు బండారి ఐలయ్య మాట్లాడుతూ బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీలో అనర్హులైన వారిని ఎంపిక చేశారని వ్యవసాయం ఉండి ఇండ్లుండి మా పేర్ల మీద లేవని తప్పుడు ప్రచారాలు పేదవారిమని కాంగ్రెస్ నాయకుల దగ్గర ప్రలోభాలు పలికి ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేర్లు ఎంపిక చేసుకున్నారని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ అని ప్రతి సామాజిక వర్గం నుంచి ఒక్కొక్కరిని తీసుకొని కమిటీ ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల జాబితా ఎంపిక చేశారని చెప్పుకుంటున్నారు కానీ ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితా ఫైనల్ గా ఎంపిక చేసింది నియోజకవర్గ ఎమ్మెల్యే మాత్రమేనని మాట్లాడారు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని మాట్లాడారు.
ఐఎఫ్టియు జిల్లా నాయకులు మాదంశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు దక్కాలని అనర్హులైన వారిని ఇందిరమ్మ ఇండ్ల జాబితా నుండి తొలగించి అర్హులైన వారిని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ముఖ్య శ్రేణులు గౌని ఐలయ్య బండారి ఐలయ్య మాదంశెట్టి నాగేశ్వరావు మోకాళ్ళ కృష్ణ యాకన్న తుడుం వీరభద్రం రాకేష్ చింత వెంకన్న మురళి తోకల వెంకన్న టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏపూరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లంబసింగి పంచాయతీ నూతి బంద గ్రామంలో
## హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్





**జనసముద్రం న్యూస్ ,మే17:**

ఉన్నత చదువులకు వెళ్ళేటప్పుడు విద్యార్థులు ఏ కోర్స్ తీసుకొని ఎలా చదవాలో తెలపడం జరిగింది..చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోరాదని పెళ్లిళ్లు చేసుకుంటే వాటి అనార్థాలు గురించి చెప్పడం జరిగింది.
యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని ఉన్నత ఆశయాలు కలిగే తల్లిదండ్రులకు గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని తెలపడం జరిగింది.
అనంతరం గ్రామంలోని యువతకు సన్మానించి అనంతరం గ్రామ యువతకు వాలీబాల్ మరియు నెట్ అందించడం జరిగింది.
మరియు గ్రామంలో ఒంటరి వృద్ధ మహిళలకు (10 మందికి)చీరలు పంపిణీచేయడం జరిగింది.
కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు టి మల్లేష్,తిరుపతిబాబు,దావీదు,మరియుగ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు

# కూకట్పల్లి లో ఉన్న 400 సంవత్సరాల చరిత్రగల ప్రాచీనమైన ఆలయం,
## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 17**

కూకట్ పల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నూతన కమిటీ సభ్యుల పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం శుక్రవారం ఆలయ ఆవరణలో అంగరంగ వైభవంగ జరిగింది.
ఈ ఆలయం సుమారు 400సంవత్సరాల చరిత్రగల పురాతనమైనదిగా ఇక్కడ వేంచేసియు న్న శ్రీ రాములవారుభక్తులకోర్కెలునెరవేర్చేకొంగుబంగారం గా ప్రసిద్ధి చెందారు. దేవాదాయ శాఖ అధికారులు నూతనసభ్యులకునియామకపత్రాలను అందచేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి శ్రీమతి పట్నం సునీతా మహేందర్ రెడ్డి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్
శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు .
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నియోజకవర్గం సీనియర్ నాయకులు, సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, సాదు ప్రతాప్ రెడ్డి, దండుగుల యాదగిరి, తూము వేణు, తూము సంతోష్, గొట్టిముక్కల దేశాల్, గూడెపు నాగరాజు, సంజీవ రావు, గోవింద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్ ,కృష్ణ రాజ్ పుత్ , మరియు మహిళా అధ్యక్షురాలు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులుగా మాధవరం శ్రీనివాస రావు (టాకిల్) మేకల సుదర్శన్, తీగల కృష్ణారావు, గుత్తికొండ వెంకట్ రావు, చెదురువల్లి శ్రీనివాస్, అంకెనపల్లి రాము, చేరుకుల రాజు యాదవ్, ముసలి బాలరాజ్, అరిగే శ్రీనివాస్, గౌండ్లలా రవీందర్ గౌడ్, తూర్పటి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషపాక నాగమణి, యంజాల సుజాత. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి గ్రామం పెద్దాయన చింతపట్ల హనుమంతరావు హాజరై నూతన సభ్యులను ఆశీర్వదించారు.

# దేశవ్యాప్త సమ్మె మే20వ తేదీ నుండి జూలై 9 కి వాయిదా
## ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్




**జనసముద్రం న్యూస్ ,మే17:**

హిందూపురం పట్టణంలోని ఇందిరా పార్క్ నందు ఏఐటీయూసీ పట్టణ కమిటీ కార్యదర్శి మారుతి రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.
ఈ సమావేశం కు ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మరియు జిల్లా కోశాధికారి బాబు హాజరు కావడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐటియుసి కార్మిక సంఘం తెలపడం ఏమనగా ఈనేల మే 20వ తేదీ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపు ఇవ్వడం జరిగింది. ప్రస్తుత భారత్ మరియు పాకిస్తాన్ మధ్య యుద్ధ పరిస్థితి కారణాల రీత్యా ఈ సమ్మె జులై 9వ తేదీకి జాతీయ కార్మిక సంఘాలు వాయిదా వేయటం జరిగింది. ఈసమ్మె వాయిదాను ఫ్యాక్టరీ యాజమాన్యం, కార్మికులు,స్వచ్ఛంద సంస్థలు,ప్రభుత్వ అధికారులు ప్రజలు, మేధావులు గమనించాలని విజ్ఞప్తి చేశారు
ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేవీ చలపతి, ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు జబీవుల్లా, ఆటో యూనియన్ అధ్యక్షులు సమీవుల్లా కార్యదర్శి నౌషద్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, కార్యదర్శి సిద్దగిరి సురేష్, ఈరప్ప, నవీన్, తదితరులు పాల్గొన్నారు

# భూభారతి సదస్సుల్లో దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ పమేలా సత్పతి



**జనసముద్రం న్యూస్**
**కరీంనగర్ జిల్లా మే 17 సైదాపూర్**

- భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులో భాగంగా, సైదాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.
- కలెక్టర్ శుక్రవారం సైదాపూర్ గ్రామపంచాయతీ మరియు వెన్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సమావేశమై వారి భూ సమస్యలపై అడిగి తెలుసుకున్నారు.
- కలెక్టర్ మాట్లాడుతూ,సైదాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో, భూ సమస్యలున్న రైతులు రెవెన్యూ సదస్సుల్లో తప్పనిసరిగా పాల్గొనాలి. నూతన చట్టం ప్రకారం వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరిస్తాం,అని తెలిపారు.
- గతంలో ప్రజలు తహసీల్దార్ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని గుర్తు చేస్తూ, ఇప్పుడైతే అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తుండటం ఎంతో సానుకూలమైన పరిణామమన్నారు.
- భూభారతి చట్టం ప్రకారం వచ్చిన దరఖాస్తులపై క్షుణ్ణంగా పరిశీలన జరిపి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ బృందాలు పూర్తి అవగాహనతో పని చేయాలని ఆమె ఆదేశించారు.
- ఈ సమావేశంలో తహసీల్దార్లు కనుకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో తిరంగా ర్యాలీ విజయకేతనం





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 17 మే :**

అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి సంఘీ భావంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల పిలుపుతో కూటమి నాయకులు తిరంగా ర్యాలీని శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నుండి టౌన్ బ్యాంక్ సర్కిల్ వరకు విజయవంతంగా తిరంగా ర్యాలీని నిర్వహించారు. పాకిస్థాన్ ఉగ్ర వాదులకు ఆపరేషన్ సింధూర్ ద్వారా గుణపాఠం చెప్పిన భరత మాత ముద్దు బిడ్డలు, వీర సైనికుల విజయకేతనానికి సంఘీభావం తెలుపుతూ తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు. భారత సైన్యానికి తమ మద్దతు తెలిపారు. ఇది మోడీ భారత్. ఆపరేషన్ సింధుర్ ఆగలేదు. ఉగ్రవాదుల వేట కొనసాగు తోందన్నారు. మోడీ సర్కార్, భారత్ ఆర్మీ జిందా బాద్. రామ్ నామ్ సత్య హే ఆపరేషన్ సింధూర్ అని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ ర్యాలీలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాష, బీజేపీ నాయకులు భగవాన్, చల్లపల్లి నరసింహారెడ్డి, ఎల్లంపల్లి ప్రశాంత్, బండి ఆనంద్, ఇంకా వేలాది మంది బిజెపి, టీడీపీ, జనసేన, మాజీ సైనికులుశ్రీనివాసులు, సైనికుల కుటుంబీకులు,ప్రజలు,పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 17**

కూకట్పల్లి పరిధిలో వరదనీటి కాలువల నిర్మాణం వర్షాకాలానికంటే ముందే పూర్తి చేయండి

జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరిన మాధవరం కృష్ణారావు

వర్షకాలానికంటే ముందే వరదనీటి కాలువల నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని మిగిలిన పనులను పూర్తి చేసేందుకు అవసరమయ్యే నిధులను మంజూరు చెయ్యాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ గారిని కలిసి కోరారు. నియోజవర్గం కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబిహా గౌసుద్దీన్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బాబూరావు, మాధవరం రంగారావు లతో కలిసి శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం, పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు కోసం వినతి పత్రాలు అందజేశారు. ప్రధానంగా బాలానగర్, ఫతేనగర్, అల్లాపూర్, బాలాజీనగర్, కెపిహెచ్బి కాలనీ ప్రాంతాల్లో సగం వరకు పనులు పూర్తయిన వరదనీటి కాలువల నిర్మాణం పనులకు మిగతా నిధులను విడుదల చేసి పనులు వర్షాకాలం లోపు పూర్తయ్యేలా చూడాలని కోరారు. అదేవిధంగా ఫతేనగర్ వద్ద ఆర్ వో బి, ఆర్ యు బి నిర్మాణం త్వరితగతిన పనులు చేపట్టాలని కోరారు.

స్మశాన వాటికల అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు. నిధుల కొరత పేరుతో గతంలో చేపట్టిన అనేక పనులను పెండింగ్లో పెట్టారని వాటిని సత్వరం చేపట్టాలని కోరారు. వీధి దీపాల నిర్వహణను గాలికి వదిలేశారని రాత్రివేళల్లో విధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కొన్నిచోట్ల మిగిలిపోయిన సిసి రోడ్ల నిర్మాణం పనులు కూడా చేపట్టాలని కోరారు. డివిజన్ల వారీగా నెలకొన్న సమస్యలను ఆయా కార్పొరేటర్లు కమిషనర్ కు వినతిపత్రం రూపంలో అందజేశారు. స్పందించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్ వెంటనే కూకట్పల్లి జోనల్ కమిషనర్ కు ఫోన్ చేసి ఎంఎల్ఏ సూచించిన పనులకు సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని, అందుకు అవసరమయ్యే నిధులనుకూడా మంజూరు చేయాలని సూచించారు. వారం రోజుల్లో వీధి దీపాల సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదనపు అంతస్తులు మాత్రమే సీజ్ చేయండి

కూకట్పల్లి నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాల పేరుతో సుమారు 44 భవనాలను టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారని, అనుమతులు ఉన్న ఫ్లోర్లను ఏవిధంగా సీజ్ చేస్తారని ఎం.ఎల్.ఎ కమిషనర్ ను ప్రశ్నించారు.

పక్కా నియోజకవర్గంలోని అనేక కాలనీల్లో ఎలాంటి అనుమతులు లేకుండా జీరో పర్మిషన్ భవనాలు కోకొల్లలుగాఉన్నాయనివాటిని వదిలేసి అనుమతులు తీసుకున్న భవనాలను ఏవిధంగా సీజ్ చేస్తారని అడిగారు. దీంతో స్పందించిన కమిషనర్ కర్ణన్ జోనల్ కమిషనర్ కు ఫోన్ చేసి అనుమతులు ఉన్న ఫ్లోర్లను వదిలేసి అనుమతులు లేని అదనపు ఫ్లోర్లను సీజ్ చేయాలని ఆదేశించారు.

# గునిగంటి బుచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

**జన సముద్రం న్యూస్ మే 17**





మహబూబాబాద్ జిల్లా పార్లమెంట్ డోర్నకల్ నియోజకవర్గంచిన్నగూడూరుమండలగుండంరాజుపల్లి గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ తండ్రి గునిగంటి బుచ్చయ్య ఇటీవలే మృతిచెందగావిషయం తెల్సుకున్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు..

ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ్ రెడ్డి,మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ్ రెడ్డి,పిసిసి సభ్యులు దశ్రు నాయక్,నెల్లికుదురు మాజీ జడ్పీటీసీ హెచ్.వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్,కౌన్సిలర్ పోతు రాజు, నెల్లికుదురు మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, ఇనుగుర్తి మండల అధ్యక్షులు కురెల్లి సతీష్,నరసింహులపేట పిఏసిఎస్ చైర్మన్ రాము గౌడ్,నాయిని శ్రీపాల్ రెడ్డి,మహబూబాబాద్ మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్,కిషన్ రాజ్ పుత్,జగన్, సురేష్, తుల ప్రణయ్ తదితరులు ఉన్నారు..

# మద్యం సేవించి వాహనం నడపరాదు: ఎస్ ఐ మునీర్



**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు మే17:**

మద్యం సేవించి వాహనం నడిపితే వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకొంటామనీ ఎస్ ఐ మునీర్ అన్నారు.మండల కేంద్రంలో కొడుకొండ చెక్ పోస్ట్ శుక్రవారం కర్ణాటక వైపు నుంచి వచ్చే వాహనా దారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా అత్యంత ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు .

కొందరు మందుబాబుల తీరు మారడం లేదు. రోడ్డు ప్రమాదాల్లో అధికశాతం మంది 25 ఏళ్ల లోపు యువకులే మద్యం తాగి వాహనాలు నడుపుతూ.. గాయపడి ప్రాణాలు కోల్పోతున్నారు. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరాస్తున్నాం ఆపై జైలు శిక్ష విధిస్తున్నా అయిన సరే మద్యం తాగి వాహనం నడుపుతున్న వారి సంఖ్య తగ్గడం లేదు. ప్రస్తుతం ఈ నేపథ్యంలో ఎస్ పి రత్నా ఆదేశాల మేరకు హైవే రహదారులలో మరింత విస్తృతంగా వాహన తనిఖీలు చేసేందుకు పోలీసులు తఖని చేస్తున్నారు..

వీటిలో అధిక శాతం ప్రమాదాలు..

వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడపడమే కారణమని చాలా వరకు పోలీసుల దర్యాప్తులో తేలింది.

ఈ నేపథ్యంలో పోలీసులు తనిఖీలు చేశారు. మద్యంతాగివాహనంనడుపుతూ పట్టుబడితే మొదట్లో వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించేవారు. దీని వల్ల మందుబాబుల తీరులో మార్పు వస్తుందని న్యాయస్థానంతో పాటు పోలీసు శాఖ భావిస్తుంది. కానీ ఆశించిన స్థాయిలో మార్పు కనిపించకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విజయ్, లింగ మూర్తి పాల్గొన్నారు

# యు జె ఎఫ్ హ్యాండ్ బుక్ ఆవిష్కరించిన కలెక్టర్

**అల్లూరి జిల్లా ఇంచార్జి,**

**జనసముద్రం న్యూస్పాడేరు, మే 17:**





ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల జర్నలిస్టుల ఫోన్ నెంబర్లతో కూడిన హ్యాండ్ బుక్ ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో దినేష్ కుమార్యూజేఎఫ్హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు. యూజేఎఫ్విశాఖ జిల్లా అధ్యక్షులు, ఏపియుడబ్ల్యూజే విశాఖ జిల్లా అధ్యక్షులు కే.రాము మాట్లాడుతూ యూజేఎఫ్ ప్రెసిడెంట్ డాక్టర్.ఎం.ఆర్.ఎన్ వర్మ ఆధ్వర్యంలోచేపట్టినసేవాకార్యక్రమాలువివరించారు. పార్లమెంటు సభ్యులు డా.గుమ్మా తనూజ రాణి యూజేఎఫ్ హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ గోవిందరాజులు , యుజెఎఫ్ కోఆర్డినేటర్ హరనాథ్, అల్లూరి జిల్లా ప్రతినిధి సూర్యారావు, చింతపల్లి ప్రతినిధులు ఆనందరాజు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ మహమ్మద్ గౌస్ కు ఆర్థిక సహాయం అందించిన టీ యూ డబ్ల్యూ జే హెచ్143 సంఘం జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి**

**జనసముద్రం న్యూస్ (మే 17)**



మహబూబాబాద్, జిల్లా సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ గౌస్ పాషా సతీమణి ఇటీవల మృతి చెందడంతో తోటి విలేఖరులు మరియు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూ డబ్ల్యూ జే హెచ్ 143) సంఘం బాధ్యులు మానవతా దృక్పథంతో గౌస్ పాషా కూ మనో ధైర్యాన్ని అందించి, మద్దినేని గుట్టయ్య , గాడిపెల్లి శేఖర్, నల్లకుంట్ల కరుణాకర్ , నీరుటి లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు , పద్మం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, తేజవత్ శ్రీను , గంధసిరి వెంకన్న , నవీన్ కుమార్ , పల్లె శ్రీనివాస్ , తప్పేట్ల రాజు , గుంటి శ్రీధర్, ఉమ్మగాని మధు , మద్దెల శ్రీను , ఇండ్ల మహేష్ సహచర మిత్రులంతా ఆర్థిక సహాయం10500 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీ యూ డబ్ల్యూ జే హెచ్143 సంఘం జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య మాట్లాడుతూ మన కుటుంబ సభ్యులైనా తోటి జర్నలిస్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఆ వ్యక్తి కి మనమందరం అండగా ఉన్నాం అనే మనో ధైర్యాన్ని ఆచరణ ద్వారా చూపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూఖ్య మోహన్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు లావుడ్యా మనోహర్ చౌహన్, సీనియర్ పాత్రికేయులుదేవేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి అందజేత



**యాదాద్రి భువనగిరి జిల్లా**

**(మే.17) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన మెట్టు అంజిరెడ్డి కుమారుడు మెట్టు బాలకృష్ణారెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ రూ.3,75,000/ ఎల్ఓసి చెక్కును మెట్టు అంజిరెడ్డికి అందజేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

# పేదలు, మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన సేవలు అందించాలి : ఎమ్మెల్యే డా మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

**జనసముద్రం న్యూస్ మే 17**



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రెడ్డి బజార్ నందుఆరోగ్య హాస్పిటల్ ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ పేదలు, మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ సూచించారు.

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

ఆస్పత్రి యాజమాన్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలందించాలని ఎమ్మెల్యే తెలియజేశారు.

ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రేమగా పలకరించాలని, వారిసమస్యలనుతెలుసుకొని మెరుగైన సేవలందించాలని, వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునే విధంగా సిబ్బంది ముందు ఉండాలని అన్నారు.. వైద్యో నారాయణి హరి అంటారని, కనిపించే డాక్టర్లే దేవుళ్ళతో సమానమని పేర్కొన్నారు.

# కూకట్ పల్లి 121 డివిజన్ పరిధిలోని దయార్ గూడ శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయ 17'వ వార్షికోత్సవం



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి. మే 17**

కూకట్పల్లి ధయర్ గూడా పరిధిలో శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయం 17వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దివ్యదర్శనమును గావించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులైనారు. అనంతరం వారి ఆహ్వానాన్ని మన్నించి వార్షికోత్సవంలో పాల్గొన్నందుకు ఆలయ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనాము ప్రసాదించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# ఆటో - ఆర్టీసి బస్సు డీ: ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి తీవ్ర గాయాలు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 17 మే 2025:-**



నిమ్మనపల్లి నుంచి కందూరు వైపు వెళ్తున్న ఆటో మరియు కందూరు నుంచి మదనపల్లి కి వస్తున్న ఆర్టీసీ బస్సు నిమ్మనపల్లి మండలం, వెంగంవారిపల్లి, సైదాపేట వద్ద డీ కొన్నాయి. ఇందులో ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని నిమ్మనపల్లి ప్రభుత్వ వైద్య శాలకు తరలించి వైద్యం అందించారు. ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరలలేదు.

# తాండుర్ పట్టణ ఎస్ఐ బదిలి



**జనసముద్రం ప్రతినిధి తాండూరు మే17**

తాండూర్ పట్టణ ఎస్ ఐ ఇక్కడ నుండీ బధిలి అయ్యరు.ఈ మేరకు పోలీసు శాఖ ఉత్తర్వులు జారి చేసింది.తాండుర్ పట్టణం ఎస్ఐ గా రమేష్ సుమారు 5 నేలల క్రితంవిధులో చేరారు.తాజాగా వికారాబాద్ జిల్లా కుల్కచెర్ల పట్టణం కు బధిలి చేసారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram